ANDHRA JYOTI, Vijayawada Regd. No. 373 ★★★ Telephone : 5343

ANDHRA PRADESH NEWSPAPER RECORDS FILE COPY

చందారేట్లు

	నేరుగా	పోస్టులో
	రు. కా.	రు. కా.
సంవత్సరానికి	28.00	31.00
ఆరు మాసాలకు	14.00	15.50
మూడు మాసాలకు	7.00	7.90
ఒక మాసానికి	2.40	2.65

సర్క్యులేషన్ మేనేజర్.
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

120246

ప్రెసెస్ బ్లాకులు
లైన్ బ్లాకులు సకాలంలో చేసిఇవ్వగలము
ఆంధ్రజ్యోతి
పో. బా. నెం. 334, విజయవాడ-2

సంపుటి 3 :: సంచిక 208 | విజయవాడ, జనవరి 30, 1963 బుధవారం | 6 పేజీలు :: 7 నయాపైసలు

"దురాక్రమణ ప్రతిఘటనకు మనం సర్వసన్నద్ధం కావాలి"

చైనా వైఖరి కారణంగా దానితో చర్చలకు అవకాశం కనిపించడం లేదని కేంద్ర హోం మంత్రి వివరణ

శాంతియుతంగా వివాద పరిష్కారానికి ఇండియా ఎప్పుడూ సుముఖమేనని విశదీకరణ

భోపాల్, జనవరి 29—

చైనా ప్రదర్శిస్తున్న వైఖరి కారణంగా దానితో చర్చలు జరపడాన్ని గురించి, ఆ చర్చల పర్యవసానాన్ని గురించి మనకు ఏమంతగా ఆశాభావం లేదని అందువల్ల దురాక్రమణను ప్రతిఘటించడానికి మనం సిద్ధంగా వుండడం అవసరమని కేంద్ర హోం మంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి నేడు హెచ్చరించారు.

చైనాతో సరిహద్దు వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించుకొనడానికిఇండియా సుముఖమేనని, అయినాదురాక్రమణను ఎదుర్కొనడానికి మనం సన్నాహాలను కొనసాగిస్తూనే వుండాలని హోం మంత్రి తెలిపారు

అకస్మాత్తుగా చైనా మన దేశంపై దాడి జరిపి తుదకు యుద్ధవిరమణను ప్రకటించినదని ఆయన అన్నారు.

ఈ వివాద పరిష్కారానికి కొలంబో సభ రూపొందించిన ప్రతిపాదనలను ఇండియా అమోదించినదని కాని చైనా వైఖరి కారణంగా దానితో చర్చలు జరిపే అవకాశాన్ని గురించిగాని ఆ చర్చల పర్యవసానాన్ని గురించిగాని మనకేమంతగా ఆశాభావం లేదని ఆయన విశదం చేశారు

మధ్యప్రదేశ్ పోలీసు దళం అధికారుల, ఉద్యోగుల సభలో హోం మంత్రి శ్రీ శాస్త్రి ప్రసంగిస్తూ వీరంతా తమ బాధ్యతను నిర్వర్తించడానికి సిద్ధంగా వుండాలని కోరారు

ఇంతకుముందు శ్రీ శాస్త్రి అజ్ఞాత వీరుని విగ్రహానికి పుష్ప గుచ్ఛాన్ని సమర్పించారు.

ఎక్కువ ఉత్పత్తి
ఎక్కువ పొదుపు
ఎక్కువ పని
తప్పక
చేయండి

"అభివృద్ధి ప్రణాళికలలో కోత వుండదు"

బెంగుళూరు సభలో
శ్రీ మురార్జీ దేశాయి వివరణ

బెంగుళూరు, జనవరి 29— రక్షణ వ్యయం దృష్ట్యా అభివృద్ధి ప్రణాళికలలో కోత పెట్టాలనే సూచనలను కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ మురార్జీ దేశాయి నిన్నఇక్కడి గర్హించారు.

ఆ విధానాలు ఆత్మహత్య సదృశమైనవని ఆయన చెప్పారు.

అభివృద్ధి కార్యక్రమాలు. రక్షణ కృషి రెండు కూడా అమలుజరగవలసినవేనని శ్రీ మురార్జీ వివరించారు. ప్రభుత్వం వద్ద డబ్బు ఉండాలంటే దేశం సర్వతోముఖాభివృద్ధి చెందాలని ఆయన వివరించారు.

అమెరికన్ కవి రాబర్ట్ ఫ్రాస్ట్ మృతి

బోస్టన్, జనవరి 29— ప్రముఖ అమెరికన్ కవి రాబర్ట్ ఫ్రాస్ట్ నేటి ఉదయం ఇక్కడ మరణించారు ఆయన వయస్సు 88 సంవత్సరాలు.

శ్రీ ఫ్రాస్ట్ గత నెలలో, ఒక పెద్ద ఆపరేషన్ జరిగింది. ఆ తర్వాత రక్తపు పోటు వచ్చింది అయితే వాటినుంచి కోలుకొంటుండగా మరణం సంభవించింది

శ్రీ ఫ్రాస్ట్ "బ్రతికివున్న అమెరికన్ కవులలో గొప్పవాడు"గా వినుతికెక్కాడు ఆయన అనధికార ఆస్థాన కవిగాకూడా పేరుపొందాడు ఈనెలలోనే మేల్ యూనివర్సిటీ బోలింజెన్ బహుమతి ఆయనకు లభించింది

డీన్ రస్క్‌తో పాక్ రాయబారి చర్చలు

వాషింగ్టన్, జనవరి 29—అమెరికాలోని పాకిస్తాన్ రాయబారి శ్రీ అజీజ్ నిన్న ఇక్కడ శ్రీ డీన్ రస్క్‌తో ఒక గంటసేపు తమ ప్రాంతంలోని పరిస్థితిని గురించి చర్చలు జరిపారు.

చర్చల తర్వాత శ్రీ అజీజ్ విలేకరులతో మాట్లాడుతూ ఇండియా వెళ్ళిన అమెరికా దక్షిణాసియా వ్యవహారాల మంత్రి శ్రీ ఫిలిప్స్ టాల్బట్ ఢిల్లీలో సంప్రతింపులు జరిపిన తర్వాత పాకిస్తాన్ వెళ్ళి ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్‌ను కలుసుకొనగలరని తెలియజేశారు.

టాల్బట్ ఇండియాలో ప్రధాని నెహ్రూను, ఉన్నతాధికారులను కలుసుకొంటారు.

శ్రీ చవాన్

ఏలూరు, జనవరి 29—కేంద్ర రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవాన్ నిన్న సాయంత్రం ఢిల్లీనుంచి ఇక్కడికి వచ్చారు.

రాజస్థాన్ ఆరోగ్య మంత్రి శ్రీ బర్కాతుల్లాఖాన్, శ్రీ జి. డి. బిర్లా ప్రభృతులు ఆయనకు స్వాగతం చెప్పారు.

ఇండియా, చైనా చర్చలకు అవకాశాలు

వెంటనే అన్వేషించాలని
డాక్టర్ సుబాంద్రియో వివరణ

కలకత్తా, జనవరి 29— సరిహద్దు సమస్యపై భారత, చైనాలు సంప్రతింపులు ప్రారంభించే సమయం తప్పకరాగలదని ఇండోనీసియా విదేశాంగ మంత్రి డాక్టర్ సుబాంద్రియో నేడిక్కడ చెప్పారు.

డాక్టర్ సుబాంద్రియో బాగ్‌కాక్ నుంచి ఢిల్లీవెడుతూ, కొద్దినేపు విమానాశ్రయంలో ఆగిన సందర్భంలో పత్రికల వారితో మాట్లాడుతూ భారత, చైనాలు సంప్రతింపులు ప్రారంభించడానికిగల అవకాశాలను వెంటనే అన్వేషించాలని కోరారు.

సరిహద్దు వివాదానికి సంబంధించిన ప్రతి సమస్యను పరిష్కరించడానికై కొలంబో ప్రతిపాదనలు ఉద్దేశించి లేవని అయితే పరిష్కారాన్ని సాధించడానికి కొన్ని సూత్రాలను రూపొందించి వున్నవని సుబాంద్రియో వివరించారు.

నుమారు 30 మంది సాయుధులైన బందిపోటులు 27వ తేదీ రాత్రి ఖెయిర్ గ్రామంపై దాడిచేసి 20 వేల రూపాయల నగదు దోచుకుపోయినట్టు ధోల్‌పూర్ వార్త.



ఢిల్లీలో రిపబ్లిక్ దినోత్సవం సందర్భంలో సాయుధ సైనిక, పౌర విన్యాసాలను పది లక్షల మందికిపైగా ప్రజలుతిలకించారు. విద్యార్థినీ విద్యార్థులు జరిపిన "మార్చ్ పాస్ట్"ను ఈచిత్రంలో చూడవచ్చు

యూరపియన్ ఆర్థిక వ్యవస్థ సవాల్

అమెరికా ఎదుర్కొనవలసి వస్తున్నట్టు కెనెడీ వివరణ

వాషింగ్టన్, జనవరి 29—యూరపియన్ సమష్టి మార్కెట్ గణనీయంగా అభివృద్ధి చెందుతున్న ఫలితంగా దాని ఆర్థిక వ్యవస్థ కూడా పెంపొందు తున్నదని, అందువల్ల అమెరికా ప్రస్తుతం దాని సవాల్‌ను ఎదుర్కొనవలసి వస్తున్నదని ప్రెసిడెంట్ కెనెడీ నిన్న రాత్రి కాంగ్రెసుకు పంపిన ఒక నివేదికలో పేర్కొన్నారు.

1962 వాణిజ్య విస్తరణ చట్టంవల్ల తన ప్రభుత్వానికి ఈ సవాల్‌ను ఎదుర్కొనే అవకాశం కలిగినదని ఆయన అన్నారు. సమష్టి మార్కెట్‌తో పాటుగా స్వేచ్ఛా ప్రపంచాన్ని పటిష్టం చేయడానికి అభివృద్ధి చేయడానికి కూడా ఈ చట్టం తమకు వీలు కల్పించినదని ఆయన చెప్పారు.

1961లో జరిగినఅంతర్జాతీయవాణిజ్యాన్ని గురించి ఆయనవివరిస్తూ ఆయుధాలు మినహా ఇతరత్రా 2010 కోట్ల డాలర్లు విలువగల వస్తువులు విదేశాలకు ఎగుమతి అయినవని తెలియజేశారు.

సిగరెట్లు త్రాగేవారికి హెచ్చరిక

బుఫాలో, జనవరి 29— సిగరెట్టును వెలిగించిన వెంటనే త్వరితంగా నాలుగయిదు దమ్ములు పీల్చి పట్టయితే ఊపిరితిత్తులలో క్యాన్సర్ వ్యాధి సంభవించే ప్రమాదం తొలగిపోతుందట.

అమెరికన్ క్యాన్సర్ సొసైటీ నిన్న ఇక్కడ ఈ విషయాన్ని తెలియజేస్తూ అసలు పొగత్రాగక పోవడం చాలామంచిదని, అయితే సిగరెట్టు అలవాటున్నవారు త్వరితంగా త్రాగినట్టయితే కొంత మేలు కలుగ గలదని వివరించింది.

ఆలస్యంగా దమ్ము పీల్చడం చాలా ప్రమాదకరమని ఎందువల్ల నంటే సిగరెట్టు చివరవుంటే కొన్ని పదార్థాలను మ్రింగేసే అవకాశంవున్నదని సొసైటీ పేర్కొన్నది.

వాతావరణం

మద్రాసు, జనవరి 29— రానున్న 24 గంటలవరకు ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లాలలోను వాతావరణం పొడిగా వుంటుంది.

సమష్టి మార్కెట్‌లో చేరికకు బ్రిటన్ యత్నం

విఫలమవుతున్న సూచనలు కన్పిస్తున్నవని బ్రస్సెల్స్ దౌత్య పరిశీలకుల భావన

బ్రస్సెల్స్, జనవరి 29—

నిన్నరాత్రి ఇక్కడ జరిగిన సమష్టి మార్కెట్ రాజ్యాల చర్చలను చూస్తే, మార్కెట్‌లో చేరాలన్న బ్రిటన్ యత్నం దాదాపు విఫలమైనట్టేనని దౌత్య పరిశీలకులు భావిస్తున్నారు.

సమష్టి మార్కెట్‌లోని ఆరు రాజ్యాలు నిన్న ఇక్కడ నాలుగు గంటలసేపు చర్చలు జరిపినవి. బ్రిటన్ చేరికపై 15 మాసాలుగా జరుగుతున్న సంప్రతింపులను వెంటనే నిలిపివేయాలని ఫ్రాన్సు నిన్నటి సమావేశంలో పునరుద్ఘాటించింది.

చర్చల పురోగతిపై సమష్టి మార్కెట్ కార్యవర్గ సమితితో నివేదికను రూపొందింపజేయాలన్న ఉద్దేశ్యంతో పశ్చిమ జర్మనీ సూచించిన రాజీ ప్రతిపాదనను ఫ్రెంచి విదేశాంగ మంత్రి శ్రీ మార్సిస్‌కౌవ్‌డీ మార్విల్ తిరస్కరించారు.

మార్కెట్‌లోనికి నూతన సభ్యులను చేర్చుకొనడానికిగల విస్తృతావకాశాలను గురించి ఈ సమితి పరిశీలించి ఆరు రాజ్యాలకు ఒక నివేదికను అందజేయాలని ఆయన సూచించారు.

నిన్నటి సమావేశం ముగిసిన తర్వాత దచ్చి విదేశాంగ మంత్రి డాక్టర్ జోసెఫ్ లన్స్ విలేకరులతో మాట్లాడుతూ చర్చలలో ఎటువంటి పురోగతిని సాధించలేదని. "నిజంగా నేడు చాలా దుర్దినము" అన్నారు.

ప్రెసిడెంట్ డిగోల్‌కు లార్డ్ హోమ్ సవాల్

వాషింగ్టన్, జనవరి 29—అమెరికా భాగస్వామ్యం లేకుండానే సమైక్య యూరపియన్ వ్యవస్థ ఏర్పడాలన్న ప్రెసిడెంట్ డిగోల్ అభిప్రాయాన్ని బ్రిటిష్ విదేశాంగ మంత్రి లార్డ్ హోం నిన్న సవాల్ చేస్తూ శ్రీ డిగోల్ ఈ విషయంలో చాలా పొరబడ్డారని అన్నారు.

అమెరికా లేకుండా సైనికరంగంలోగాని ఇతర రంగాలలో గాని యూరప్ ముందుకు పోగలదని శ్రీ డిగోల్ భావించినట్టయితే ఆయనతో తాము ఏకీభవించలేమని ఆయన చెప్పారు.

'అమెరికన్ న్యూస్ అండ్ వరల్డ్ రిపోర్ట్'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో లార్డ్ హోం మాట్లాడుతూ కమ్యూనిస్టుల సవాలును ఎదుర్కొనడానికి, జరుగుదేశాల అభివృద్ధికి, పాటుపడడానికి యూరప్ - అమెరికా, కామన్వెల్త్ రాజ్యాలు తమ విధానాలను సమన్వయం చేసుకోవలసి వుందన్నారు.

సమష్టిమార్కెట్‌లో బ్రిటన్‌కు స్థానాన్ని కల్పించడానికి విరాకరించి నట్టయితే విదేశీ మార్కెట్లలో పోటీని తట్టుకొనే విధంగా తాము కొత్త విధానాన్ని రూపొందించుకొనగలమని ఆయన చెప్పారు.

ప్రాక్పశ్చిమ రాజ్యాల సంబంధాలను గురించి ప్రస్తావిస్తూ, క్యూబన్ సంక్షోభం వల్ల, ఇండియాపై చైనాదాడివల్ల కష్టనష్టాలకు తమ విదేశాంగ విధానాన్ని జాగ్రత్తగా పరిశీలించు కొనవలసివచ్చినదని ఆయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో పంటల పరిస్థితి

మొత్తం మీద సంతృప్తికరంగానే వున్నట్టు మంత్రి శ్రీ బలరామరెడ్డి ప్రకటన

అధికవర్షాలవల్ల గుంటూరు జిల్లాలో కొంత నష్టం సంభవించినదని వివరణ

మద్రాసు, జనవరి 29 —

ఆంధ్రప్రదేశ్‌లో పంటల పరిస్థితి మొత్తంమీద మెరుగుగానే వున్నదని రాష్ట్ర వ్యవసాయమంత్రి శ్రీ బలరామరెడ్డి నేడిక్కడ తెలిపారు.

అయితే అధిక వర్షాలవల్ల గుంటూరు జిల్లాలో పంటలు కొంత దెబ్బతిన్నవని, కోస్తా ప్రాంతంలో తెల్లకంకి తెగులువల్ల మూటికి 50 నుంచి 60 వంకుల మేరకు పంట దెబ్బతినడం జరుగుతున్నదని ఆయన చెప్పారు.

ఈ తెగులు నివారణకు పంటలకు ముందు జల్లడం కోసమై కేంద్ర ప్రభుత్వ వద్దనుంచి, ప్రయివేటు కంపెనీలనుంచి రాష్ట్ర ప్రభుత్వం బిమానాలను తెప్పిస్తున్నట్టు కూడా ఆయన వివరించారు.

వ్యవసాయోత్పత్తిని పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వం తన శక్తికొద్ది యత్నిస్తున్నదని శ్రీ బలరామరెడ్డి తెలిపారు.

ముఖ్యంగా తెలంగాణా ప్రాంతంలో చెరువుల నిండా నీరువున్నదని, అక్కడ రెండవ పంట బాగా పండగలదని భావించబడుతున్నదని ఆయన అన్నారు.

అనావృష్టికి గురి అయిన జిల్లాలలోకూడా ఇప్పుడు పంటలు మొత్తంమీద బాగానే వున్నవన్నారు.

శ్రీ బలరామిరెడ్డి చిత్తూరు వెడుతూ హైదరాబాద్ నుంచి నేటి ఉదయం ఇక్కడికి వచ్చారు.

'వివిధ దేశాలమధ్య శాంతియుత సహజీవనం వర్ధిల్లాలి'

వివాదాలను శాంతియుత మార్గం ద్వారా పరిష్కరించుకొనాలని నెహ్రూ, సిహనౌక్‌ల సంయుక్త ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 29—

వివాదాలను శాంతియుతంగా పరిష్కరించుకొనాలని, విభిన్న రాజకీయ, సిద్ధాంతాలను కలిగివున్న దేశాలు శాంతియుత సహజీవన విధానాన్ని అనుసరించాలని తాము విశ్వసిస్తున్నట్టు ప్రధాని నెహ్రూ, ప్రిన్స్ నరోదమ్ సిహనౌక్ నేడిక్కడ విడుదలైన సంయుక్త ప్రకటనలో తెలియజేశారు.

ఈ సంయుక్త ప్రకటనలో ఇంకా ఇలా వున్నది:

"శాస్త్ర, సాంకేతిక రంగాలలో విశేష పురోభివృద్ధి సాధించబడిన ఆధునిక ప్రపంచంలో, ప్రత్యేకించి అణుశక్తి ఉత్పత్తి రంగంలో గణనీయమైన అభివృద్ధి సాధించబడిన దృష్ట్యా నాగరికత మానవాళి మనుగడకు, సంబంధించిన సమస్య అత్యంత ప్రధానమైనదని, అణ్వాయుధాలను విధ్వంసంచేయడము. నిరాయుధీకరణను అనుసరించడము ముఖ్యమైన విషయం.

"వచ్చే నెలలో తిరిగి సమావేశం కాబోతున్న నిరాయుధీకరణ కమిటీ నిరాయుధీకరణను సాధించడంలో సత్వర పురోభివృద్ధిని సాధించగలదని ఆశిస్తున్నాము"

కొలంబో ప్రతిపాదనలను ఇండియా అంగీకరించిన దుకు నరోదమ్ సిహనౌక్ తన సంతృప్తిని ప్రకటించారు. భారత - చైనా సరిహద్దు సమస్యను శాంతియుత పద్ధతుల ద్వారా సంతృప్తికరంగా పరిష్కరించడంలో భారత నాయకులు సమర్థులని తమకు పూర్తి విశ్వాసమున్నట్టు సిహనౌక్ ప్రకటించారు.

ఇండియా, కంబోడియా దేశాల ప్రజల జీవిత ప్రమాణాలను మెరుగుపరచడానికి ఉభయ దేశాలలోను, సాంఘిక, ఆర్థికాభివృద్ధి కార్యక్రమాలను అమలుజరపడంలో దృష్టిని కేంద్రీకరించాలని, శాంతి సాధనకై కృషి చేయాలని ఉభయదేశాల ప్రధానులు అంగీకరించారు. ఉభయదేశాలు అనుసరిస్తున్న అలీన విధానంపట్ల తమ సంపూర్ణ విశ్వాసాన్ని ప్రకటించారు.

శ్రీ సిహనౌక్ ఆగ్రా పయనం

కంబోడియా రాకుమారుడు నరోదమ్ సిహనౌక్, ఆయన సతీమణి నేడిక్కడ నుంచి ఆగ్రామీదుగా బొంబాయి బయలుదేరి వెళ్ళారు. విమానాశ్రయంలో సిహనౌక్ బృందానికి రాష్ట్రపతి రాధాకృష్ణన్, ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకీర్‌హుస్సేన్, ప్రధాని నెహ్రూ, కేంద్ర మంత్రివర్గ సభ్యులు, వివిధ రాయబార వర్గాల వారు వీడ్కోలిచ్చారు.

మైసూరు రాష్ట్రంలో రక్షణనిధికి 28వ తేదీ నాటికి 229 కోట్ల రూపాయలు రాబడినట్టు బెంగుళూరు వార్త.

భారీ విద్యుత్ పరికరాల కర్మాగారం

ఢిల్లీకి ముఖ్యమంత్రి రాయబారం

హైదరాబాద్, జనవరి 29—

రామచంద్రపురం వద్ద భారీ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీని స్థాపించాలని గట్టిగా పట్టుబడుతూ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి, ప్రధాని నెహ్రూ వద్దకు రాయబారం వెళ్ళగలరని తెలుస్తున్నది.

ఈ లోపుగా ముఖ్యమంత్రి ప్రణాళికా ప్రాయాన్ని పరిశీలించి ప్రధానికి ఒక లేఖను వ్రాస్తారని కూడా తెలుస్తున్నది.

మొన్న జరిగిన మంత్రి మండలి సమావేశంలో మంత్రులు ఈ మేరకు సూచించినట్టు కూడా తెలియ వచ్చింది.

లోకంతీరు

"ఇల్లు అద్దెకు అడిగితే ఇవేం ప్రశ్నలయ్యా ? తమ్ముతావా, దగ్గుతావా, నిద్రలో గుర్రుపెడతావా అంటూ-!"

1963 జనవరి 30 బుధవారం
శ్రీ శుభకృతునామ సంవత్సర
మాఘ శుద్ధ పంచమి
పంచమి ఉ॥ 8-1
షష్ఠి తె॥ 5-37
ఉత్తరాషాఢ వ॥ 8-54
వర్జ్యం: రా॥ 8-8 నుంచి 9-32 వరకు
* * *
1963 జనవరి 31 గురువారం
శ్రీ శుభకృతునామ సంవత్సర
మాఘ శుద్ధ సప్తమి
సప్తమి తె॥ 3-22
రేవతి: ఉ॥ 7-12
అశ్వని: తె॥ 5-40
వర్జ్యం: రా॥ 1-55 నుంచి 3-26 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

ఆయుధ సహాయం

చైనా దాడివల్ల ఏర్పడిన తక్షణ ప్రమాదాన్ని ఎదుర్కొనడానికి అమెరికా, కామన్వెల్త్ రాజ్యాలు ఇండియాకు దాదాపు పన్నెండుకోట్ల డాలర్ల విలువైన ఆయుధ సహాయం చేశాయి. ఇది స్వల్పమే కావచ్చుగాని, అడిగినదే తడవుగా ఎట్టి అరమరికలు లేకుండా, అది మనకు వెంటనే అందడం, దురాక్రమణదారుపై దాని ప్రభావం—ఇవే అందులో పరిగణించదగిన అంశాలు.

అయితే, పాతిక లక్షలైన్యం, అత్యాధునికమైన ఆయుధాలు కలిగిన చైనాను ఎదుర్కొనడానికి ఈ స్వల్ప సహాయం చాలదని వేరే చెప్పనక్కరలేదు. ఇంతకంటె భారీ [illegible]న ఆయుధ సహాయం [illegible]లసిందని మిత్రరాజ్యా[illegible] శాశ్వతంగా మనం [illegible]యా వుండడం కూడా [illegible]ముంజసర కాదు. మన దేశ రక్షణకు అవసరమైన ఆయుధ సామగ్రిలో అధిక భాగాన్ని మనదేశంలోనే ఎప్పటికైనా ఉత్పత్తి చేసుకొనక తప్పదు.

ఇండియా రక్షణ వ్యవస్థను పటిష్ఠం చేయడానికి స్థానికంగానే ఆయుధోత్పత్తి జరగాలని, అందుకు తాము చేయూత నివ్వాలని పశ్చిమ రాజ్యాలు గుర్తించాయి. ఈ ఉద్దేశంతోనే వచ్చే నెల మొదటి వారంలో అమెరికా, కామన్వెల్త్ రాజ్యాలనుంచి సైనిక నిపుణుల బృందం ఒకటి ఇండియా రానున్నది. అది భారత ప్రభుత్వంతో చర్చించి, దీర్ఘకాలిక సహాయం విషయమై తమ తమ ప్రభుత్వాలకు సిఫార్సులు చేయనున్నది. ఈ సిఫార్సులు ఆధారంగా తుది నిర్ణయాలు జరుగనున్నాయి

చైనా తిరిగి దాడి జరిపితే భారత నగరాలకు విమాన రక్షణ కల్పించే విషయమై ఈ సైనిక బృందం భారత ప్రభుత్వంతో చర్చలు జరపుతుందని అమెరికన్ విదేశాంగ మంత్రి డీన్‌రస్క్ మొన్న వెల్లడించారు ఇండియాలో విమాన నిర్మాణానికి సోవియెట్ యూనియన్ సహాయం చేస్తున్నది గనుక, తాము మరి ఆ విషయమై పట్టించుకోనక్కరలేదని పశ్చిమ రాజ్యాలు భావిస్తే వుండవచ్చు. తూర్పు, పశ్చిమ పాకిస్తాన్‌లలో తమకు స్థావరాలు ఎలాగూ వుండనే వున్నాయి గనుక, ఇండియాకు ఆ పద సంభవించి నప్పుడు మాత్రమే తమ విమానాలను పంపి రక్షణ కల్పించవచ్చునని కాబోలు ఆలోచనై వుండవచ్చు. అయితే, ఇందులో ఒక చిక్కు వున్నది. తమ దేశంలోని స్థావరాలనుంచి ఇండియాకు రక్షణగా, చైనాకు వ్యతిరేకంగా పాశ్చాత్య విమానాలను ప్రయోగించడానికి పాకిస్తాన్ అంగీకరించాలి. మొత్తం భారత ఉపఖండపు రక్షణ అవిభాజ్యమని పాకిస్తాన్ గ్రహించినప్పుడే అది సాధ్యమవుతుంది.

అలా కాక, దీనికి, కాశ్మీర్ సమస్యకు ముడిపెట్టి పాకిస్తాన్ గొంతెమ్మ కోరికలు కోరితే, తన షరతులపై ఆ సమస్య పరిష్కారం కావాలని పట్టుబడితే, అంతకంటె అవివేకం మరొకటి వుండదు చైనానుంచి తన భూభాగాన్ని రక్షించుకొనడం ఇండియా కెంత ముఖ్యమో, తన రాజ్యాంగ వ్యవస్థలో అంతర్భాగమైన కాశ్మీర్ రక్షణ కూడా అంతే ముఖ్యం. పశ్చిమ రాజ్యాలు ఈ విషయాన్ని సానుభూతితో అర్థం చేసుకోగలవనే మనం ఆశించవచ్చు.

ఇండియా పోలెండ్‌ల ఆర్థిక సంబంధాలు

అభివృద్ధిచేసే అవకాశం వున్నదని శ్రీ రపాకీ వివరణ

వార్సా జనవరి 29—పోలిష్ విదేశాంగ మంత్రి శ్రీ అడమ్‌రపాకి ఇండియా పర్యటనను ముగించుకొని నిన్ననే ఇక్కడకు తిరిగి వచ్చారు.

పోలెండు, ఇండియాలమధ్య సాంస్కృతిక, ఆర్థిక, సాంఘిక సంబంధాలను పెంపొందించుకొనే అవకాశాలు హెచ్చునున్నవని ఆయన విమానాశ్రయంలో వున్నారు

శాంతియుత సహజీవనం, నిరాయుధీకరణ, తదితర అంతర్జాతీయ సమస్యల విషయంలో ఉభయదేశాల అభిప్రాయాలు ఒకటిగానే వున్నందుకు తన తెంతో సంతోషంగా వున్నదని ఆయన చెప్పారు

శ్రీ సి. వి. నరసింహన్ ఆసియా పర్యటన

న్యూయార్క్, జనవరి 29—ఐక్యరాజ్య సమితి అధికారి శ్రీ సి వి నరసింహన్ ఆసియాలో ఒక నెలరోజులపాటు పర్యటన జరపడానికి నిన్న రాత్రి ఇక్కడనుంచి బయలుదేరి వెళ్ళారు.

అఫ్రో, ఆసియన్ దేశాల సమైక్యం

ఇండియా పాత్రకు ప్రిన్స్ సిహనౌక్ ప్రశంస

న్యూఢిల్లీ, జనవరి 29— ఇండియా అలీన విధానాన్ని అనుసరించడంలో ప్రధాని నెహ్రూ గణనీయమైన పాత్ర వహిస్తున్నారని కంబోడియా రాజుమాజీరాజు శ్రీ నరోదమ్ సిహనౌక్ ప్రసంసిస్తూ తమ దేశం కూడా ఈ విధానాన్నే అనుసరిస్తున్నదని, ఈ విషయంలో ఆఫ్రో - ఆసియన్ రాజ్యాలన్నీ భారత దేశాన్ని ఆదర్శంగా తీసుకొనాలని అన్నారు.

రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ గౌరవార్థం నరోదమ్ సిహనౌక్ నిన్నరాత్రి ఇక్కడ విందు చేశారు.

ఈ విందులో ఆయన మాట్లాడుతూ ఇంకా యిలా చెప్పారు:

"ఇండియా, కంబోడియాల ప్రజలు అనుసరించే ఆచారాలు, సంప్రదాయాలు చాలవరకు ఒకే విధంగా వున్నందువల్ల ఉభయదేశాలు పరస్పరం సదవగాహన చేసుకున్నవి.

"గతంలో మాకు సర్వవిధాల తోడ్పడినందువల్ల, ఇకముందు కూడా భారతదేశంతో నిత్యసంబంధాలను కలిగి వుండే విధానాన్నే కొనసాగిస్తాము.

"నేను ఇక్కడ వున్న కాలంలో ఉభయదేశాల నాయకుల మధ్య జరిగే సంభాషణల ఫలితంగా సంబంధాలు మరింతగా బలపడగలవని ఆశిస్తున్నాను.

ఆసియా ప్రాంతంలోని దేశాలకు ఇండియా నాయకత్వ పాత్ర వహిస్తున్నందుకు శ్రీ సిహనౌక్ ప్రశంసించారు. ఇండియా అలీన విధానాన్ని అనుసరించడంలో ప్రధాని నెహ్రూ కృషికి తన అభినందనలు తెలియజేస్తూ, తమ దేశంకూడా ఈ విధానాన్ని అనుసరిస్తున్నదని చెప్పారు.

రాష్ట్రపతి రాధాకృష్ణన్ ప్రసంగిస్తూ కళలు, ఆచార వ్యవహారాలు, సంప్రదాయాలు ఒకే విధంగా వున్న కారణంగా ఇండియా కంబోడియాల మధ్య సన్నిహిత సంబంధాలు కలవని చెబుతూ, ఆధునిక యుగంలోకూడా, ఉభయ దేశాలు ఆర్థికంగాను, సుదృఢమైన భావంతోను పురోగమించడానికి కృషి చేయాలని చెప్పారు

మొజాంబిక్‌లోని భారతీయులు

నౌకలో బొంబాయి రాక

బొంబాయి, జనవరి 29 — పోర్చుగీస్ పాలన క్రిందవున్న మొజాంబిక్‌లో వి 370 మంది భారతీయులు నేడు ఇక్కడకు నౌకలో వచ్చారు

మొజాంబిక్‌లో భారతీయులకు చెందిన ఆస్థిపాస్తులను పోర్చుగీస్ ప్రభుత్వం స్వాధీనం చేసుకొన్నదని ప్రయాణ ఆవసరాల నిమిత్తం చిన్న మొత్తాన్ని తమతో తీసుకురావడానికి పోర్చుగీస్ అధికారులు అంగీకరించారని వారు ఇక్కడ తెలియజేశారు.

రోదసీ పరిశోధన కార్యక్రమాలు

తృతీయ ప్రణాళికలో అదనపు నిధులకై యత్నిస్తున్నట్టు భాభా వివరణ

అహమ్మదాబాద్, జనవరి 29—రోదసీ పరిశోధన పరకాలకు తృతీయ ప్రణాళికలో అదనపు నిధుల కేటాయింపుకై ప్రయత్నిస్తున్నట్టు అణుశక్తి సంఘం చైర్మన్ డాక్టర్ హెచ్. జె భాభా తెలియజేశారు.

నిన్న ఇక్కడ ఏర్పాటు చేయబడిన రోదసీ భౌతిక శాస్త్రగోష్ఠికి డాక్టర్ భాభా ప్రారంభోత్సవంచేసిన సందర్భంలో పైవిధంగా చెప్పారు

తృతీయ ప్రణాళికకు తుదిరూపమిచ్చినప్పుడు రోదసీ పరిశోధనకు నిధులను కేటాయించడం జరుగలేదని, ఆయన తెలిపారు

1961 తర్వాత రోదసీ పరిశోధనల బాధ్యతను అణుశక్తి సంఘానికి అప్పగించిన తర్వాత దీనికి నిధులను కేటాయించవలసిన అవసరం మేల్పడినట్టు ప్రభుత్వం గుర్తించిన దని చెప్పారు

అణుశక్తి సంఘం వారు రోదసీ పరిశోధన పరకాలను రూపొందించారని, వీటిని అమలు జరపడానికి డబ్బును కేటాయించ వలసిందిగా ప్రభుత్వాన్ని కోరడానికి నిశ్చయించారని డాక్టర్ భాభా తెలియజేశారు

మూడవ అణు విద్యుత్కేంద్రం

మద్రాసు నమీపంలోని మహాబలిపురం వద్ద నెలకొల్ప తలపెట్టిన అణువిద్యుత్కేంద్రం నమూనాను ఇండియాలోనే తయారు చేయగలరని డాక్టర్ భాభా తెలియజేశారు

తారాపూర్ అణువిద్యుత్కేంద్రం విషయంలో నమూనాను రూపొందించడానికి విదేశీ నిపుణుల తోడ్పాటును పొందామని కాని మహాబలిపురం కేంద్రం నమూనా, నిర్మాణాల విషయంలో అట్టిది జరుగదని ఆయన తెలిపారు

గుజరాత్‌లోని తవరివిడి ప్రాజెక్టు సిద్ధమై నప్పుడు సూరత్ జిల్లాలో అణువిద్యుత్కేంద్రాన్ని నెలకొల్పే అవకాశం లభించగలదని తేల్చారు.

అగ్నేయాసియా భద్రతా సమస్యలు

లార్డ్ హోంతో ఫిలిప్పీన్స్ ఉపాధ్యక్షుని చర్చలు ప్రారంభం

లండన్, జనవరి 29— అగ్నేయాసియా భద్రతా సమస్యను గురించి బ్రిటిష్ విదేశాంగమంత్రి లార్డ్ హోం, ఫిలిప్పీన్ ఉపాధ్యక్షుడు శ్రీ ఇమాన్యుయల్ పీలెజ్‌లు నిన్న ఇక్కడ తర్చలను ప్రారంభించారు,

ఈ తర్చలు గత గురువారం నాడే ప్రారంభం కావలసి వుంది. అయితే శ్రీ పీలెజ్‌కు ఇన్‌ఫ్లూయెంజా రావడంవల్ల నిన్నటివరకు వాయిదా పడినవి.

ఉత్తర బోర్నియోపై ఫిలిప్పీన్స్‌కు సార్వభౌమాధికారం వుందాలన్న విషయాన్ని కూడా తాను ఈ తర్చలలో ప్రస్తావించగలనని శ్రీ పీలెజ్ విలేకరులతో చెప్పారు. (ఈ కోరికను బ్రిటన్ మొదటనుంచి తిరస్కరిస్తున్నది.)

అగ్నేయాసియా ప్రాంతంలో మలేసియా నమాఖ్యత ఏర్పడడం వల్ల కమ్యూనిజానికి అది పెద్ద ఆవరోధం కాగలదని, అందువల్ల తాము దాని ఏర్పాటును సమర్థిస్తున్నామని లార్డ్ హోం చెప్పినట్టు తెలుస్తున్నది.

అయితే మలేసియాలో ఉత్తర బోర్నియో చేరడంవల్ల ఫిలిప్పీన్స్ ప్రెసిడెంట్ తనసమస్యల్ని స్వయంగా తెలియజేయడం వల్ల ఈ తర్చలలో కొత్తదనమేమీ ఏర్పడినట్టు పరిశీలకులు భావిస్తున్నారు.

మైదాన ప్రజలతో నీషావాసుల స్నేహ కాంక్ష

శ్రీ చాలిహా వివరణ

కరీంగంజ్, జనవరి 29—నీషా ప్రజలు మైదానాలలో నివసిస్తున్న ప్రజలతో ప్రేమ సౌభ్రాతృత్వాలతో నివసించాలని కోరుతన్నారని అస్సాం ముఖ్యమంత్రి శ్రీ బి. పి. చాలిహా మొన్నరాత్రి ఇక్కడొక సభలో ప్రసంగిస్తూ చెప్పారు.

చైనా దురాక్రమణ నుంచి దేశాన్ని రక్షించడానికి, పర్వత ప్రాంతవాసులు మైదానవాసుల మధ్య ఐకమత్యం అవసరాన్ని శ్రీ చాలిహా వక్కాణించారు

నీషా ప్రజల నైతిక స్థాయి తెక్కుచెదరలేదని తాను ఇటీవల అక్కడ పర్యటించి తెలుసుకొన్నానని శ్రీ చాలిహా చెప్పారు.

"ఇండియాకు ఏదేశం పట్ల శత్రుభావం లేదు"

కరీంగంజ్, జనవరి 29— ఇండియాకు ఏదేశం ఎడ శత్రుభావం లేదని, అయితే ఏదేశమయినా భారత భూభాగాన్ని కబళించడానికి ప్రయత్నిస్తే ప్రతిఘటించితీరుతుందని అస్సాం ముఖ్యమంత్రి శ్రీ బి. పి. చాలిహా మొన్న యిక్కడకు 60 కిలోమీటర్ల దూరంలోగల రామకృష్ణనగర్‌లో ప్రసంగిస్తూ చెప్పారు.

చైనా లక్షమంది సైనికులను పంపితే, వారిని తరిమికొట్టడానికి మనం పది లక్షల మంది సైనికులను పంపుతామని శ్రీ చాలిహా హర్షధ్వానాల మధ్య చెప్పారు.

నేపాల్, పాకిస్తాన్‌ల మధ్య వాణిజ్యం

ఒప్పందంపై కరాచీలో సంతకాలు

కరాచీ, జనవరి 29—నేపాల్, పాకిస్తాన్‌ల మధ్య నిన్న ఇక్కడ ఒక వాణిజ్యం మార్కెటింగ్ ఒప్పందం కుదిరింది.

ఈ ఒప్పందంపై నేపాల్ వాణిజ్య శాఖ మంత్రి శ్రీ వేదానంద ఝా, పాకిస్తాన్ వాణిజ్యశాఖ మంత్రి శ్రీ వహీదు జామన్‌లు సంతకాలు చేశారు

ఈ ఒప్పందం రీత్యా ఒక దేశం మరొక దేశం భూభాగంగుండా ఎటువంటి విధి నిషేధాలు లేకుండా సరకులను ఎగుమతి, దిగుమతి చేసుకొనడానికి వీలు కలుగుతుంది.

నేపాల్, పాకిస్తాన్‌ల మధ్య ప్రత్యక్ష ఆర్థిక సహకారానికి ఈ ఒప్పందం ఉద్దేశించబడినదని కూడా ఒక ప్రకటనలో తెలియజేశారు.

ఢాకా, ఖట్మాండూల మధ్య విమానాల సర్వీసు

ఢాకా, ఖట్మాండూల మధ్య తమ తమ విమానాలను నడుపుకొనడానికి పాకిస్తాన్, నేపాల్‌లు అంగీకరించాయి.

ఇండియా, చైనాలతో నేపాల్ మైత్రి

శ్రీ ప్రసాద్ సింగ్ వివరణ

పాట్నా, జనవరి 29-నేపాల్‌కు ఇండియా, చైనాలు గొప్ప స్నేహితులని, తన అభివృద్ధి ప్రణాళికలకు ఈ రెండు దేశాల సహకారం కావాలని నేపాల్ ఇరిగేషన్ మంత్రి శ్రీ నాగేశ్వర్ ప్రసాద్ సింగ్ నిన్న ఇక్కడ పాట్నా పత్రికార్ పరిషత్ సమావేశంలో ప్రసంగిస్తూ చెప్పారు.

ఇండియా, నేపాల్‌ల స్నేహం వృద్ధి చెందుతుందని, బాధ్యతారహితంగా కొందరు వ్యక్తులు కల్పించిన అపోహలు తొలగిపోతున్నవని ఆయన అన్నారు. ఈ రెండు దేశాల స్నేహం హిమాలయాలవలె ప్రాచీనమూ, పవిత్రమైనదని శ్రీ సింగ్ అన్నారు.

రష్యా జపానుల వాణిజ్య ఒప్పందం

వచ్చేనెలలో టోక్యోలో సంతకాలు

టోక్యో, జనవరి 29—రష్యా, జపాన్‌ల మధ్య నిన్న ఇక్కడ మూడు సంవత్సరాల కాలపరిమితి గల వాణిజ్య ఒప్పందం కుదిరింది. దీనిపై వచ్చే నెలలో లాంఛనప్రాయంగా సంతకాలు జరుగుతాయి.

ఈ ఒప్పందంరీత్యా ఉభయ దేశాలమధ్య 67 కోట్ల డాలర్ల నుంచి 70 కోట్ల డాలర్ల వరకు వాణిజ్యం జరుగుతుంది గత ఒప్పందం క్రింద 42 కోట్ల డాలర్ల మేరకు మాత్రమే వర్తకం జరిగింది.

[8 వ కాలం తరువాయి]

ప్రతి కాంగ్రెసువాది తనను తాను ప్రశ్నించుకోవాలి" అని 1941లో గాంధీజీ అన్నారు అలాగే నేడు ప్రతి ఒక్క భారతీయుడు ఎంత పెద్ద పదవిలో వున్నా, లేక పనిలేక లేక పేదోద్యోగి అయివున్నా "అహింసకు అనారమైన సమానత్వ సాధనకై నేనేమి చేశాను?" అని ప్రశ్నించుకోవాలి. తన జీవితం సామాన్య ప్రజలకు నిన్నకంటే నేడు నన్నిహితంగా ఉందా? దూరమైందా? అని పరిశీలించుకోవాలి, ఈ పరిశీలనతో భారత ప్రజ పట్టుదలగల పటిష్టమైన సమాజంగా రూపొందుటే కాక, అహింసపైన ప్రభుత్వాన్ని పురోగమింప జేయగలుగుతుంది.

తమసో మా జ్యోతిర్గమయ

మహాత్మా గాంధి నిర్యాణం చెంది నేటికి పదిహేను సంవత్సరాలయింది. ఈ పవిత్ర సంస్మృతి దిన సందర్భంలో ఈ క్రింది రెండు వ్యాసాలను ప్రచురిస్తున్నాము

—ఎడిటర్

సరిగ్గా నేటికి పదిహేనేళ్ళక్రితం యీ నాడు మహాత్ముడు పవిత్రమైన ప్రార్థనాస్థలిలో హత్యగావింపబడ్డాడు. ఎప్పుడూ లేనిది ఆనాడు ఆయన ప్రార్థనాస్థలానికి పది నిమిషాలు ఆలస్యంగా వచ్చాడు. వస్తూనే ఆయన అనుకున్నాడు. "ఎప్పుడూ బంగీమని పాయంత్రం ఐదు కొడుతూండగా ప్రార్థనాస్థలంలో వుండాలని సంకల్పం. ఎంత నియమంగా పాటించాలనుకున్నా దీనికి ఏదో అంతరాయం కలుగుతోనే వుంది."

"బాపు బాపూ! మీరీమధ్య కొత్తగా ప్రైమ్ కీప్ చెయ్యడంలేదు." అన్నారు ప్రక్కన నడుస్తోన్న ఆభా, మనూ లిద్దరూ.

మహాత్మాజీ ఇద్దరి భుజాలపైన చెయ్యి వేసుకుని నడుస్తూనే అన్నారు ఛలోక్తిగా

శశాంక

"నా ప్రైమ్ కీపర్స్ అంటూ వేరే ఒకరుండగా ప్రైమ్ కీప్ చెయ్యాల్సిన అవసరం నాకేం పట్టింది. అదంతా వారే చూచుకోవాలి."

అవును ఎవ్వరేది జరగాలో భగవంతుడే నిర్ణయించాలి. అట్టి భగవంతుణ్ణే మించిన ప్రైమ్ కీపర్స్ ఎవరు? అనిర్ణయం ప్రకారమే గాంధీజీ ఆ రోజు ప్రార్థన స్థలానికి పది నిమిషాలు ఆలస్యంగా వచ్చారు.

"అది నిజమే. ఆ విధంగా ఎప్పటికప్పుడు జరుగ వలసిన కార్యక్రమాలను దృష్టిలో వుంచుకొని ఆయా విషయాలను సూచించే ప్రైమ్ కీపర్సునైనా ఒక కంటితో కనిపెట్టాలా అక్కరలేదా?" మనూగాంధీ కాబోలు అంది. నిజానికి ఆరోజుల్లో గాంధీజీ అనుదిన కార్యక్రమాలన్నిటినీ వాళ్ళిద్దరే నిర్వహించేవారు అప్రకారమే గాంధీజీ కొన్ని క్షణాల వరకూ అతి ముఖ్యమైన పరిస్థితుల దృష్ట్యా పటేల్‌తో ప్రస్తావిస్తోన్నప్పుడు ఆ నేక పార్టు ప్రార్థనా సమయం ఆసన్నమౌతుందని హెచ్చరిక చేశారు అయినా ప్రయోజనం లేకపోయింది

నాటికి వల్లభాయ్ పటేల్‌జీ మధ్య విభేదాలు తీవ్ర రూపం దాల్చి ఇతరులకు అలుసుగా తయారవుతున్నాయి మహాత్మునికి ఇది నచ్చలేదు. తరిగి చారిత్రకుడు [illegible] అర్థం చేసుకొని కలసి కట్టుగా నిలబడి దేశాన్ని నడిపించాలి రేపటి నాయకత్వం వారిది అట్టి వారి మధ్య విభేదాలు దేశానికి ఎంతటి ఉపద్రవాన్ని కలిగిస్తాయి సరిగ్గా ఈ ఆలోచనలతోనే మహాత్ముని హృదయం ఆవేదనపడింది. అందుకే ఆయన అన్నీ విస్మరించారు. ఒక్క పటేల్ వల్లభాయ్‌జీల మధ్య సామరస్యమే ఆయన దృష్టిలో వుంది.

అసలాయన ఫిబ్రవరి ఒకటవ తేదీన బయలుదేరి సేవాగ్రామ్ వెళ్ళవలసివుంది. ఆ కార్యక్రమాన్ని పత్రికలలో చూచిన విలేకరిఒకాయనగాంధీజీని ప్రశ్నించాడు: "బాపూ రేపు ఒకటవతేదీన బయలుదేరి సేవాగ్రామ్ వెడతారటకదా మీరు..."

"ఎలా తెలుసు నీకు?"

"పత్రికలలో చూచాను..."

"బాను ... పత్రికలలో ఏమని వుంది - గాంధీ సేవా గ్రామ్ వెళతాడని - ఆవును ఆ గాంధీ ఎవడో మాత్రం నాకు తెలియదు—"

ఏదో దివ్యమైన శక్తి ఆయనను మార్చివేస్తున్నది. ఎంత ప్రార్థనకు ఆలస్యంగా బయలుదేరకూడదనుకున్నా ఆ నాడేమిటో ప్రార్థనకు రావడం ఆలస్యమే అయింది. అలాగే గాంధీజీ సేవాగ్రామ్ వెళ్ళాలని సంకల్పించుకున్నారు. 1వ తేదీన ప్రయాణంకూడా పెట్టుకున్నారు. కాని, ఎదుకో సేవాగ్రామ్ వెడతానని ఆయన నిశ్చయంగా చెప్పలేక పోయారు. అంతకు పూర్వమే వల్లభాయ్‌జీతో చెప్పనే చెప్పారు: "రేపు నేను సేవాగ్రామ్ వెళ్ళనే వెళ్ళను మీ రిద్దరూ పరస్పరం అవగాహన చేసుకొని కలసికట్టుగా పనిచేస్తేనే కాని నేను ఢిల్లీ వదలిపెట్టను"

గాంధీజీ సేవాగ్రామ్‌కు వెడతారనే వార్త విని ఢిల్లీ మౌలానాలందరూ బిల బిలా వచ్చుగెత్తుకు వచ్చారు ఆ నాడే. ఒక్క మహాత్ముని అస్తిత్వమే ఢిల్లీ మహమ్మదీయుల నందరినీ హిందూ మతోన్మాదుల హింసాకాండ నుంచి తప్పించి ఒక రక్షణ కల్పిస్తున్నది. అట్టి మహాత్ముడు ఢిల్లీ వదలివెడితే పరిస్థితులు ఎలా వుంటాయో? మౌలానాలందరూ అసహాయంగా అక్రోశించారు. మళ్ళీ వారంతట వారే సమాధానపడ్డారు, "మహాత్మాజీ ఎక్కడ వున్నా ఆయన వ్యక్తిత్వమే, ఆశయ శుద్ధే అందరినీ న్యాయమార్గంలో నడిపిస్తుంది మనకు వచ్చిన ప్రమాదం లేదు."

ఇంతకీ గాంధీజీ సేవాగ్రామ్ వెడతారో వెళ్ళరో ఎవరికీ నిర్ధారణగా తెలియదు. మొత్తంమీద జానొకటితలస్తే దైవమొకటి తలుస్తున్నాడు సంకల్పాలన్నీ వికల్పాలుగా పరిణమిస్తామేమో... ఏమో... ఎవరు చెప్పగలరు.

అసలా రోజున గాంధీజీకి ఏమీ బాగులేదు ఆ రోజు ఆయన మార్నింగ్‌వాక్‌కి వెళ్ళనే లేదు రోజూ పుచ్చుకునే పనుపు తాటిబెల్లం పిల్ల పుచ్చుకోనేలేదు. సరిగ్గా ఆనాడే పనుపు నిండుకొంది. ఆకారణం చేతనే మనూగాంధీ ఆనాడు గాంధీతో కలసి తిరుగుకుండా పనుపు చేస్తూ వుండిపోతానంది. కాని గాంధీజీ ఉద్యమం వేరు. అహింసపై ఆధారపడిన ఆ నడి కార్యక్రమాలు ఎప్పటికప్పుడు ఆగిపోతూ వుండేవి. అనిశ్చితమైన భవిష్యత్తు కోసం అంతగా ఆగ్రత్త పడడం ఆయనకు రుచించలేదు.

"ఎవరికి తెలుసు...రేపటి పడకముందు ఈ రోజు ఏమి కానున్నదో .... ఈ రాత్రికి నేను బ్రతికివుంటే అప్పుడా పని చేద్దువు గాని..."

గాంధీజీ అప్రయత్నంగానే అన్నాడు యదాలాపంగానే అన్నట్లు అనిపించింది అప్పటికో మరో ఆలోచనకు తావే లేకపోయింది. అయినా ఆ రాత్రి-పొరపాటైన ఆనాటి చీకటి-ఆయనను పొట్టపెట్టుకొంది అనిశ్చితమైన భవిష్యత్తులా నల్లగా అలుముకుపోయింది.

గాంధీజీ గాడ్సే అనే మతోన్మాదుని ముష్కరత్వానికి బలిపై నేలకొరిగిపోయాడు. హింసా - అసహనమూ - మతోన్మాదమూ - అనే మూడు గుళ్ళు....ముగ్గురు ప్రజల శత్రువులపై ఒక్కుమ్మడిగా లంఘించి మహాత్ముని హతమార్చాయి. మూర్తీభవించిన అహింసా స్వరూపము నెత్తురుమయమై పోయింది. చీకటిని పోద్రోలే చిరంతన ప్రేమజ్యోతి ఆరిపోయింది. నిస్సహాయమైన ఆశేష భారత ప్రజనీ, చీకటి చేజిక్కించుకొంది.

పండిట్‌జీ శరవేగంతో పడుగెత్తుకు వచ్చారు. నిశ్చలంగా నిర్జీవంగా నేల మీద పడివున్న గాంధీజీ పొత్తిళ్ళలో తలదూర్చి వెక్కివెక్కి రోదించాడు. దిక్కుమాలినట్టు దారికేసి. అంతటితో ఆయన మళ్ళీ కార్యరంగంలో ప్రవేశించేశారు. కాని గాంధీజీ అస్తమయంతో యీ అలోతనా భారమంతా ఆయనపైనే పడ్డది. ఏట్టి దుష్కర సమస్యనైనా పరిష్కరించవలసిన బాధ్యత నేడు పండిట్‌జీ భుజస్కంధాలపైనే పడ్డది. ఇప్పుడాయన మాటలే మనకు బాట!

ఈ విషయాన్ని సర్దార్‌జీయే చెప్పారు. ఆ తర్వాత 1960 వ సంవత్సరం అక్టోబర్ రెండవ తేదీన ఇండోర్‌లో ప్రసంగిస్తూ "మన నాయకుడు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ తన వారసునిగా పేర్కొంటూ ఈ విషయాన్ని ఇదివరలో గాంధీజీయే ప్రకటించారు. అది ఆయన అభిమతం. దాన్ని మీరూ, నేనూ అందరూ శిరసావహించవలసిందే. ఎవరయితే దాన్ని హృదయ పూర్వకంగా అంగీకరించలేక పోతారో వారు దేవుని ముందు కూడా అపరాధులుగానే పరిగణింపబడతారు."

ఆ విధంగా దైవదత్తమైన నాయకత్వాన్ని స్వీకరించి పండిట్‌జీ మనందరీ పదిహేనేళ్ళ నుంచీ నడిపిస్తున్నారు. క్లిష్టమైన, కష్టమైన నేటియుద్ధ బీభత్సంలో కూడా పండిట్‌జీ నాయకత్వంమే మనకు శ్రీరామరక్ష కాగలదు. ఇంతకన్నా విపరీతమైన బీభత్సాలను ఆత్మ శక్తితో ఎదుర్కొనగలిగిన మనమిప్పుడు నిరుత్సాహపడి చిక్కులు చూడవలసిన అవసరంలేదు. గాంధీజీయే ఒకచోట చెప్పినట్టుగా "దాపోలకో-రెండే రెండు. మధ్యగా బీడువులా ప్రశకడమన్న ఆలోచనే లేదు."

మతోన్మాదం విచ్చుకత్తిలా నీడల్లో యదేచ్ఛగా సంచరించే రోజుల్లో గాంధీజీతో ఎవరో అన్నారు:

"మన త్రీనైనా కనీసం మన కాన్సెంట్రేషన్ క్యాంపుల్లో వుంచడం శేయస్కరం. బొత్తిగా రక్షణలేకుండా వళ్ళను గూండాల మధ్య వదలివేయడం సమంజసంకాదు." అని

"ప్రమాదాన్ని యెదుర్కొనడంలో వున్న ధీరత్వం తప్పించుకుపోవడంలో లేదు. ధైర్యానికి స్త్రీలూ - పురుషులూ, బాలురూ - వృద్ధులూ అనే విభజన వుండదు. అది అందరికీ అవశ్యనీయమైనదే. అందుకు అందరూ బావుపైనా సిద్ధపడి ఆ అరిష్టాన్ని అరికట్టవలసినదే!" అని గాంధీజీ ఆదేశించారు.

నేడు చైనా ఉపద్రవం జాతి స్వాతంత్ర్యాన్ని పట్టుపెడతోన్న రోజుల్లోకూడా మన ప్రధాని నెహ్రూ అదే చెబుతున్నారు. అది గాంధీజీ ఆదేశమే కదా మరి—



మానవుడైన ఉపదేశాలు విడిచిపెట్టవు. పండిట్‌జీ, గోలు గోలుమని విలపించారు.

బాపూజీ సలహాలకై పడుగెత్తడం పరిపాటి అయిపోయింది పండిట్‌జీకి! ఎప్పుడు ఏ సందేహం వచ్చినా దాని పరిష్కారానికై నేరుగా బాపూజీ పాదాలవద్దకే పరుగెత్తుకు వెళ్ళేవారు. ఎప్పుడూ ఏదీ స్వయంగా పరిష్కరించడానికి యోచించేవారుకాదు. ఆ పవిత్రమూర్తివద్దనే ఆయన సందేహాలన్నిటికీ సమాధానాలు వెక్కివెక్కి రోదించాడు. దిక్కుమాలినట్టు దారికేసి. అంతటితో ఆయన మళ్ళీ కార్యరంగంలో ప్రవేశించేశారు. కాని గాంధీజీ అస్తమయంతో యీ అలోతనా భారమంతా ఆయనపైనే పడ్డది. ఏట్టి దుష్కర సమస్యనైనా పరిష్కరించవలసిన బాధ్యత నేడు పండిట్‌జీ భుజస్కంధాలపైనే పడ్డది. ఇప్పుడాయన మాటలే మనకు బాట!

ఈ విషయాన్ని సర్దార్‌జీయే చెప్పారు. ఆ తర్వాత 1960 వ సంవత్సరం అక్టోబర్ రెండవ తేదీన ఇండోర్‌లో ప్రసంగిస్తూ "మన నాయకుడు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ తన వారసునిగా పేర్కొంటూ ఈ విషయాన్ని ఇదివరలో గాంధీజీయే ప్రకటించారు. అది ఆయన అభిమతం. దాన్ని మీరూ, నేనూ అందరూ శిరసావహించవలసిందే. ఎవరయితే దాన్ని హృదయ పూర్వకంగా అంగీకరించలేక పోతారో వారు దేవుని ముందు కూడా అపరాధులుగానే పరిగణింపబడతారు."

ఆ విధంగా దైవదత్తమైన నాయకత్వాన్ని స్వీకరించి పండిట్‌జీ మనందరీ పదిహేనేళ్ళ నుంచీ నడిపిస్తున్నారు. క్లిష్టమైన, కష్టమైన నేటియుద్ధ బీభత్సంలో కూడా పండిట్‌జీ నాయకత్వంమే మనకు శ్రీరామరక్ష కాగలదు. ఇంతకన్నా విపరీతమైన బీభత్సాలను ఆత్మ శక్తితో ఎదుర్కొనగలిగిన మనమిప్పుడు నిరుత్సాహపడి చిక్కులు చూడవలసిన అవసరంలేదు. గాంధీజీయే ఒకచోట చెప్పినట్టుగా "దాపోలకో-రెండే రెండు. మధ్యగా బీడువులా ప్రశకడమన్న ఆలోచనే లేదు."

మతోన్మాదం విచ్చుకత్తిలా నీడల్లో యదేచ్ఛగా సంచరించే రోజుల్లో గాంధీజీతో ఎవరో అన్నారు:

"మన త్రీనైనా కనీసం మన కాన్సెంట్రేషన్ క్యాంపుల్లో వుంచడం శేయస్కరం. బొత్తిగా రక్షణలేకుండా వళ్ళను గూండాల మధ్య వదలివేయడం సమంజసంకాదు." అని

"ప్రమాదాన్ని యెదుర్కొనడంలో వున్న ధీరత్వం తప్పించుకుపోవడంలో లేదు. ధైర్యానికి స్త్రీలూ - పురుషులూ, బాలురూ - వృద్ధులూ అనే విభజన వుండదు. అది అందరికీ అవశ్యనీయమైనదే. అందుకు అందరూ బావుపైనా సిద్ధపడి ఆ అరిష్

స్వాతంత్ర్యపరిరక్షణకు ఆంధ్రుల అండదండలు

దివితాలూకాలో మంత్రిశ్రీ శివరామప్రసాద్‌కు 114 వేలు నిధి సమర్పణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఐందరు, జనవరి 28—కృష్ణా జిల్లా దివి తాలూకా కూచిపూడి, కల్లపల్లి బ్లాకులకు చెందిన గ్రామాలలో రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ యార్లగడ్డ శివరామప్రసాద్ 18 నుంచి 24 వ తేదీ వరకు ఆయా ప్రాంత రక్షణ మండలుల సహాయంతో రక్షణ నిధికి సేకరించిన మొత్తం రు. 1 14 033 ల 63 నయాపైసలు, బంగారం గాజులు 39, ఉంగరాలు 310, గొలుసులు 3, చెవి పోగులు, దద్దులు 46, గుండీలు మూడు (గొలుసుతో సహా), 7 వెండి ఎడ్ల గంటలు, ఆరు వెండి చతకాలు, ఒక వెండి కప్పు.

ఇవిగాక ఆరోగ్యశాఖ మంత్రిగారి కుటుంబాలకు చెందిన విరాళాలు; కల్లపల్లి షుగర్స్ లిమిటెడ్ రు 25000. వారి స్వంత కుటుంబము నుంచి రు 20 వేలు, శ్రీ సి. రామనాథబాబు అయిదువేలు, వై. రామకృష్ణప్రసాద్—మూడువేలు, వానిరెడ్డి బాలశంకర శేఖరవరప్రసాద్ (అమరావతి రాజా) రు 2116 లు, ఈ కుటుంబీకులు యిచ్చిన మొత్తం రు 55,116 లు.

గ్రామాలవారి విరాళాలు :

మల్లంపల్లి రు 1751, కోనూరు 8063 రూపాయలు, బంగారం వుంగరాలు 16, చెవి పోగులు 8, కాజు రు 4303, గాజులు 2, వుంగరాలు 5, ఒక గొలుసు, చెవి వస్తువులు 6, పెదముత్తేవి రు 4300, గాజులు 6, ఉంగరాలు5, చెవి దుద్దులు 2, కొండారం రు 1623, మంటసాల పాలెం రు 10682, ఉంగరాలు 5, చెవిపోగులు 2, కొత్తపల్లి రు 2637, ఒక ఉంగరం, తాడేపల్లి 762, కొడాలి 1182, ఉంగరాలు3, చినకళ్ళేపల్లి 1209, గాజులు2, గోగినేనివారి పాలెం రు 2015, ఉంగరాలు 3 చెవి వస్తువులు ఒక జత, శ్రీ కాకుళం రు 2339, తెలుగురాపాలెం 150, మొవ్వ రు 9451, గాజులు 6, ఉంగరాలు 13, ఒక గొలుసు, చెవి వస్తువులు 16, మూడు గుండీలు (గొలుసుతోసహా), పెదయాదర 1151, వడపాలెం 2508, చినయాదర 50, పెదకళ్ళేపల్లి 1723, మంగళాపురం 2197, గాజులు 6, ఉంగరాలు 3 ఒక గొలుసు, దివరకోట రు 5 1 2 2½ ఉంగరాలు 3, చెవిదుద్దులు 2 దారివద్రు రు 2 2 3 6, ఉంగరాలు 2, లంకపల్లి 6106, గాజులు 5, ఉంగరాలు 4, చెవి వస్తువులు 2, యార్లగడ్డ రు 4147, నడకుదురు రు 1952, పురిటిగడ్డ 1182, మేకావారిపాలెం రు 828, పాలకోలు రు 210 గాజులు 2, ఉంగరాలు 3, చెవి వస్తువులు 2, కృష్ణధామపురం రు 420, రావివారిపాలెం 337, మోదేవి రు 1327, కల్లపల్లి రు 7000, పగాయతిప్ప రు 1343, రామరుపాలెం రు 1000, గాజులు 3, బార్లపూడి రు 1431, గాజులు 3, ఉంగరాలు 9, చెవి వస్తువులు 4, ఉప్పెనమద్రు రు 5548 గాజులు 3, ఉంగరాలు 11, చెవి దుద్దులు 2, అయ్యంకి రు 100, గూడపాడు రు 1101, గాజు 1, వుంగరాలు 5, వేమలపల్లి రు 280, పెదపూడి రు 1616, ఉంగరాలు 4, యద్దనపూడి రు 572, ఉంగరం 1, చినముత్తేవి రు 316, అవిరిపూడి రు 459, పోలంకిపాడు రు 300, మంత్రిపాలెం రు 1485, నిడుమోళు రు 1380, బొబ్బర్లంక రు 625.

ఐందరు శ్రీజనతాఆర్టు థియేటరు సభ్యులు 15 రూపాయలు రక్షణ నిధికి విరాళంగా ప్రధానికి పంపారు.

గద్వాల

రెవిన్యూ మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి ఇటీవల ఇక్కడకు వచ్చారు. ఆ సందర్భంలో రక్షణ నిధికి 40 వేల రూపాయల నగదు, 825 గ్రాముల బంగారం సమర్పించారు. మంత్రికి వేసిన దండను వేలంవేయగా 1116 రూపాయలకు పాడారు.

సిద్దిపేట

ఇటీవల రెవిన్యూ మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి ఇక్కడకు వచ్చినపుడు ప్రజలు రక్షణ నిధికి 57 వేల రూపాయల నగదు, మూడువందల గ్రాముల బంగారం ఆయనకు సమర్పించారు. మంత్రి వెంట జిల్లాకలెక్టర్ శ్రీ సి. యన్. శాస్త్రి, పరిషత్ అధ్యక్షుడు ఎం. బాగారెడ్డి కూడా ఉన్నారు.

తాండూరు

రక్షణ నిధికి ఇక్కడ శ్రీ కె. లక్ష్మీకాంతమోహన్ సమర్పించిన షేక్స్పియర్ పుస్తకం "మెన్ అండ్ వుమెన్" వేలం వేయగా 125 రూపాయలకు పాడారు.

నిజామాబాద్

గవర్నర్ శ్రీ యన్. యం. శ్రీనగేష్ ఇటీవల కామారెడ్డి వచ్చారు. రక్షణనిధికి కామారెడ్డి పంచాయతీ సమితి తరపున అధ్యక్షుడు శ్రీ రాజారెడ్డి 40,500 రూపాయలు, కామారెడ్డి మునిసిపల్ చైర్మన్ 10,150 రూపాయలు, దోమకొండ బ్లాక్ రక్షణ మండలి 36 వేల రూపాయలు గవర్నర్‌కు సమర్పించారు.

ఉదారంగా విరాళాలు సమర్పించినందుకు గవర్నర్ పౌరులు అభినందించారు మాతృదేశ రక్షణకు అవిరళంగా కృషి చేయ వలసిందని విజ్ఞప్తి చేశారు.

విజయవాడ

కృష్ణాజిల్లా అగ్రికల్చరల్ ఆఫీసుసిబ్బంది స్థానిక గాంధీ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకిలో 36 రూపాయలు జమకట్టారు.

విజయవాడ కో- ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకిలో బ్యాంకి ఏరియాలోని సహకార సంఘాలు వ్యక్తులు, బ్యాంకి సిబ్బంది నాల్గవ తేదీ నాటికి జమకట్టిన మొత్తం 11,291 రూపాయల 29 నయాపైసలు.

పై మొత్తంగాక 12 వ తేదీవరకు 368 రూపాయల 29 నయాపైసలు వచ్చాయి.

బ్యాంకి సిబ్బంది శ్రీ నెహ్రూ జన్మదినోత్సవం సందర్భంగా ప్రతినెల తమ జీతాల నుంచి కొంత నిధి సేవ్వడానికి నిశ్చయించి యిప్పటికి రెండు దఫాలుగా 193 రూపాయల 25 నయాపైసలు 142 రూపాయల 36 నయాపైసలు చెల్లించారు.

వీరంకిలాకు

కృష్ణా జిల్లా వీరంకిలాకు ప్రజలు, ఉద్యోగులు ముప్పయి మందికంటె శ్రీ కల్లం కోటిరెడ్డి అధ్వర్యాన ఆ గ్రామంలో నిర్మించబడుతున్న పాలశీతల కేంద్ర భవనాలను కాంక్రీటువేసి, తద్వారా వచ్చిన 116 రూపాయలు నిధికి సమర్పించారు.

గంగలకుర్తి అగ్రహారం

అమలాపురం తాలూకా గంగలకుర్తి అగ్రహారం టీచర్స్ అసోసియేషన్ సెంటర్, ప్రాథమికోపాధ్యాయుల సెంటర్ కార్యదర్శి ద్వారా 74 రూపాయల, 87 నయాపైసలు పంపారు.

రాజమండ్రి

రాజమండ్రి ప్రెస్ వర్కర్స్ ఒక బహిరంగ సభలో నూరు రూపాయలు అందజేశారు. ఈ మొత్తాన్ని యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీ ఏన్. సత్యనారాయణ రెడ్డికి అందజేశారు.

రాజమండ్రిలో వెంకటనాగదేవి సిల్క్ పాలెస్ వారు కేంద్ర ఆరోగ్యశాఖ ఉపమంత్రి కర్నల్ డి. యన్. రాజు గారికి ఇటీవల విందుచేసిన సందర్భంలో థియేటర్ యజమానులు శ్రీమతి నోరి తండ్రమతి దేవి ఆరు వందల రూపాయలు విరాళమిచ్చారు.

సైనికులకు అయిదువేల సిగరెట్లు, ఐదువేల బీడీలు కూడా థియేటర్ తరపున సమర్పించారు

కొవ్వూరు

పశ్చిమ గోదావరి జిల్లా కొవ్వూరుకు చెందిన స్వర్గీయ కోడూరి అప్పారావుగారి సతీమణి శ్రీమతి అన్నపూర్ణమ్మ 20 కాసుల బంగారు కంఠాభరణం, వారికుమార్తె శ్రీమతి [illegible] దేవి 4½ కాసుల బంగారు నెక్లెస్ విరాళం మిచ్చారు.

శ్రీమతి వేగేశన వెంకటసుబ్బమ్మ ఒక గాజు, శ్రీ యుతులు నిడదవోలు సీతారామయ్య ఒక వుంగరం ఎం వెంటరాజు ఒక ఉంగరం, కె ఆర్ వి ప్రసాద్ ఒక బంగారం గడియారం, కె సుబ్బారావు ఒక బంగారపు గడియారం, కుమారి శ్రీరామరత్నం ఒక వుంగరం, కుమారి అల్లా వెంకటలక్ష్మి ఒక వుంగరం యిచ్చారు.

చాట్రగడ్డ

రేపల్లె తాలూకా (గుంటూరు జిల్లా) చాట్రగడ్డ ఎన్. వి. ఎన్. ఎ. హైస్కూల్ విద్యార్థులు 244 రూపాయలు విరాళ మిచ్చారు.

హైస్కూల్ విద్యార్థులు, సిబ్బంది వరికోత ద్వారా సేకరించిన 60 రూపాయలు కూడా సమర్పించారు. అధ్యాపకులు వేరుగా 138 రూపాయలు అందజేశారు.

పాఠశాల ప్రత్యేక నిధులనుంచి 663 రూపాయలు కూడా యివ్వబడ్డాయి. మొత్తం ఈ పాఠశాల తరపున 1105 రూపాయలు నిధికి సమర్పించారు.

గొల్లపూడి సమితి

ఇటీవల జరిగిన కృష్ణాజిల్లా గొల్లపూడి పంచాయతీ సమితి సమావేశంలో సమితి తరపున అధ్యక్షులు శ్రీ వల్లూరు పూర్ణచంద్రరావు 1209 రూపాయలు అందజేస్తూ మరొక అయిదువేలు త్వరలో సేకరిస్తామని వాగ్దానం చేశారు.

గోపాలపురం సమితి

గోపాలపురం సమితినుంచి ఇంతవరకు 21 వేల రూపాయల నగదు, 70 గ్రాముల బంగారం నిధికి జమ కట్టారు.

కొయ్యలగూడెం సమితి

కొయ్యలగూడెం సమితిలో ఇప్పటికి 16,500 రూపాయలనగదు నిధికి సమర్పించబడింది 11,440 రూపాయల డిపెన్స్ సర్టిఫికెట్లుకూడా కొన్నట్టు బి. డి. ఓ. ద్వారా తెలుస్తున్నది.

భీమనపల్లి సమితి

భీమనపల్లి పంచాయతీ సమితిలో ఎకరానికి 8 రూపాయల వంతున వసూలు చేయాలని నిర్ణయించబడింది.

గత మూడవ తేదీన జరిగిన సమితిరక్షణ మండలి సమావేశంలో ఈ నిర్ణయం చేస్తూ మార్చి చివరకు మూడు లక్షలు సేకరించాలని సంకల్పించారు.

కొత్తగూడెం

రిపబ్లిక్ దినోత్సవంనాడు సింగరేణి గనుల కార్మికులు, ఉద్యోగులు, కొత్తగూడెం పౌరుల తరపున రక్షణనిధికి మూడులక్షల రూపాయలు సమర్పించారు.

సింగరేణి కాలరీస్ జనరల్ మేనేజర్ శ్రీ యన్ కె. నర్లుండ్‌కర్ ముఖ్యమంత్రికి మూడు లక్షలరూపాయలకు చెక్కువంపారు. సింగరేణి కాలరీస్ కార్మికులు, సిబ్బంది, కొత్తగూడెం పౌరులు కలసి ఇంతవరకు 4 లక్షల 50 వేల రూపాయలు సమర్పించారు.

వరంగల్ జిల్లాలో పదిలక్షల పైగా నిధి

కలెక్టర్ వెల్లడి

వరంగల్ జనవరి 29 — వరంగల్ జిల్లాకు కేటాయించ బడిన 12 లక్షల 60 వేల లక్ష్యంలో 5 వ తేదీ నాటికి 10 లక్షల పది వేల 448 రూపాయల 28 పైసలు వచ్చినట్టు జిల్లా కలెక్టర్ శ్రీ వి. శ్రీనివాసచారి తెలియజేశారు.

నిడదవోలు

కొవ్వూరు రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ శ్రీ ఎం. శివజీరావు, తహశీల్దార్ శ్రీ పి సంజీవరావు, డిప్యూటీ తహశీల్దార్ శ్రీ సి కృష్ణారావు ఇటీవల కొవ్వూరు రెవిన్యూ డివిజన్ గ్రామాలలో పర్యటించి రక్షణ నిధికి 60 వేల రూపాయలు సేకరించారు. వారు ఇంతవరకు రెండు లక్షల రూపాయలు సేకరించారు.

కొవ్వూరు తాలూకా తిరుమలాపురం గ్రామ కరణం శ్రీ కనుపర్తి లక్ష్మీనరసింహం రెండువేల రూపాయలు సమర్పించారు.

భీమదోలు గ్రామముననబు శ్రీ జగ్గారావు 1116 రూపాయలు, శ్రీ ఈడుపుగంటి గురవయ్య (పల్లమట్ల గ్రామముననబు) అయిదు వందల రూపాయలు, శ్రీ ఈడుపుగంటి గంగయ్య వెయ్యి రూపాయలు సమర్పించారు

పశివేదల

కొవ్వూరు తాలూకా పశివేదల రైతులు ఎకరాకు పది రూపాయల చొప్పున యివ్వడానికి నిశ్చయించుకొని మొదటిదఫాగా ఎనిమిది వేల రూపాయలు సమర్పించారు ఇందుకు శ్రీ ఆలపాటి సుబ్బారావు, వేగి వీరన్న కృషి చేశారు.

తాడేపల్లిగూడెం

ముఖ్యమంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డి ఇటీవల పెంటపాడు వచ్చినప్పుడు శ్రీ బి. యన్. రెడ్డి పిల్లలు చెవులుపోగులు, సతీమణి మంగళసూత్రం రక్షణ నిధికి సమర్పించారు

తెనాలి

ఇటీవల ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి మంత్రి శ్రీ ఆలపాటి వెంకటాచయ్య మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ నాడార్ గుంటూరు వెడుతూ సంగంజాగర్లమూడిలో వచ్చారు గ్రామస్తులు బ్రహ్మాండమైన [illegible] చేశారు.

ఆ సందర్భంలో 19 మంది శ్రీలు రక్షణ నిధికి ఆరు ఉంగరాలు, ఒక రాళ్ళ నెక్లెస్, అయిదు జతల చెవుల పోగులు, రెండు ముక్కు పూసలు, నాలుగు గాజులు ఒక కాసు, జత లోలకులు, ఒక లాకెట్, ఒక చేతి గడియారం రక్షణ నిధికి సమర్పించారు

శ్రీ రామదాస్ ట్రాన్స్‌పోర్టు కంపెనీ విరాళం

లఘుపరిశ్రమల మంత్రి శ్రీ ఎం. ఎస్ లక్ష్మీనరసయ్య ఇటీవల కాకినాడలోని శ్రీ రామదాస్ ట్రాన్స్‌పోర్టు లిమిటెడ్ వారి ఫ్యాక్టరీని సందర్శించారు.

మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ వి. సత్తిరాజు కంపెనీ తరపున రక్షణనిధికి 25 వేల రూపాయల విరాళం ప్రకటించారు.

ఇరగవరం

పశ్చిమ గోదావరి జిల్లా ఇరగవరంలోని జిల్లా పరిషత్ ఉపాధ్యాయులు, విద్యార్థులు రక్షణనిధికి 1572 రూపాయల 5న పై సమర్పించారు. ప్రత్యేక దుసుముల నిధి నుంచి 1430 రూపాయలు రక్షణ సర్టిఫికెట్లలో ముదుపు పెట్టారు.

సిరిపురం

మధిర తాలూకా సిరిపురంలోని బాపూజీ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల ఉపాధ్యాయులు, గుమాస్తా, నౌకర్లు కలసి రెండు రోజుల వేతనం 161 రూపాయల 37 నయాపైసలు, విద్యార్థులు 335 రూపాయల 36 నయాపైసలు, బాలమిత్ర సంఘం 25 రూపాయలు సమర్పించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పరికోత ద్వారా 40 రూపాయలు సేకరించారు. ప్రధానోపాధ్యాయులతోసహా అయిదుగురు ఉపాధ్యాయులు ఈ సంవత్సరాంతంతంవరకు ప్రతి నెలా ఒకరోజు వేతనం యివ్వడానికి నిశ్చయించారు.

రామన్నపాలెం

ఏలూరు తాలూకా, రామన్నపాలెం గ్రామస్తులు 1,200 రూపాయలు సమర్పించారు.

శ్రీ కోపేరి అబ్బయ్య రెండు ఉంగరాలు సమర్పించారు.

శ్రీయుతులు డి. శ్రీకృష్ణ జగన్మోహనరావు, డి. డి. వెంకటప్పయ్యరావు, పర్వతనేని విశ్వయ్య, ఆదివి సోమసుందరం పర్వతనేని వెంకటనారాయణ తలా ఉంగరం సమర్పించారు.

శ్రీ బొడ్డు అప్పయ్య జత చెవులపోగులు సమర్పించారు.

హైదరాబాద్

జనవరి 22 వ తేదీన ముఖ్యమంత్రికి ఈ క్రింది వారినుంచి విరాళాలు అందాయి.

ది ఆంధ్రబ్యాంక్ లిమిటెడ్ 25 వేల రూపాయలు, నానక్‌రామ్ భగవాన్‌దాస్ సైన్స్ కళాశాల విద్యార్థులు 5555 రూపాయలు, ఇండో—అమెరికన్ ఫిలాటెలిక్ సొసైటి 1001 రూపాయలు, 23 వ అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనవారు అయిదు వందల రూపాయలు సమర్పించారు.

మహబూబ్‌నగర్ ప్రజారక్షణ మండలి సమావేశం

మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి విజ్ఞప్తి

మహబూబ్‌నగర్, జనవరి 29—మహబూబ్‌నగర్ జిల్లా ప్రజారక్షణ మండలి సమావేశం 18 వ తేదీన జిల్లా కలెక్టర్ శ్రీ దత్తగిరి కురేషీ అధ్యక్షతన జరిగింది.

ఈ సమావేశంలో రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి ప్రసంగిస్తూ, జిల్లాలో ఇంతవరకు ఎనిమిది లక్షల రూపాయలను సేకరించడం ప్రశంసనీయమని, ఈ జిల్లాలో రక్షణ నిధి సేకరణ అత్యమైన పది లక్షల రూపాయలను సాధ్యమయినంత త్వరితగతిని వసూలు చేయడానికి కృషిచేయాలని అన్నారు.

మహబూబ్‌నగర్ జిల్లాలో చెరువుల మరమత్తు పనులు నిర్వహించాలని సంకల్పించి నట్టుగా ఆయన చెప్పారు.

రాష్ట్ర పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ శ్రీ నరేంద్ర లూథర్ ఈ సమావేశంలో ప్రసంగించారు.

శ్రీకాకుళం

జిల్లా కలెక్టర్ శ్రీ సయ్యద్ నూరుల్ హసన్‌జాఫ్రీ రక్షణనిధి సేకరణకు జిల్లాలో పెక్కు ప్రాంతాలలో పర్యటించి బహిరంగ సభలలో ఉపన్యసించారు. ఇంతవరకు శ్రీకాకుళం జిల్లాలో 16 లక్షల రూపాయలు సేకరించారు. 1887 గ్రాముల బంగారం సేకరించారు.

రైతుల వాగ్దానం

ఒంగోలు తాలూకా తిమ్మసముద్రం రైతులు 30 వేలు, బాపట్ల తాలూకా కారంచేడు రైతులు 36 వేలు వసూలు చేసి యివ్వగలమని వాగ్దానం చేశారు.

ధాన్యం రూపేణా కూడా విరాళ మివ్వడానికి వీరు నిర్ణయించి, అందుకు కృషి చేస్తున్నారు.

వెంకటాపురం

ఖమ్మం జిల్లా మధిర తాలూకా వెంకటాపురం గ్రామ రైతులు జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ జలగంవెంగళరావుకు 1,283 రూపాయలు సమర్పించారు. చౌడవరం రైతులు 145 రూపాయ లిచ్చారు. ఒక పూలదండను [illegible] రెడ్డి [illegible] రూపాయలకు పాడారు.

నూజివీడు

నూజివీడు పట్టణ రక్షణ మండలి ఇటీవల జిల్లా కలెక్టర్ శ్రీ కరీం అధ్యక్షతను సమావేశమైన సందర్భంలో గిల్డ్ ఆఫ్ సర్వీస్ తరపున రెండు వేల రూపాయల చెక్కును, శ్రీ రాజరాజేశ్వరి బిస్కట్ కంపెనీ యజమాని శ్రీ అరుణాచలం రు 101 సమర్పించారు.

మంగళగిరి

మంగళగిరి పంచాయతీ సమితి హాలులో ఇటీవల జరిగిన ఒక సమావేశంలో కలెక్టర్ శ్రీ ప్రభాకుమార్ నిధి సేకరణను మరింత చురుకుగా సాగించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశానికి రక్షణ మండలి సభ్యులు ఇతర అధికారులు, అనధికారులు హాజరయ్యారు

జగత్యాలలో సాంస్కృతిక ప్రదర్శనద్వారా నిధి సేకరణ

హైదరాబాద్, జనవరి 25—కరీంనగర్ జిల్లా జగత్యాల స్టేట్ బ్యాంకి సిబ్బంది రక్షణ నిధి సహాయార్థం సాంస్కృతిక ప్రదర్శన ఏర్పాటు చేశారు.

ఈ ప్రదర్శనద్వారా 2,100 రూపాయలు రక్షణ నిధికి సేకరించారు.

స్థానిక ఎన్. జి. వోల సంఘం అధ్వర్యాన ఈ ప్రదర్శన సమయంలో టి స్టాల్‌ను నిర్వహించి 70 రూపాయలను రక్షణ నిధికి సేకరించారు.

కడలి

మంగళంపల్లి సోమసుందరం రు 300, మైలవరపు రాధాకృష్ణ రు 200, కె. సూర్యనారాయణ రు 250, వాసంశెట్టి పుల్లయ్య రు 300, ఇ. రామలింగేశ్వరరావు రు 160, కాదంబరి మల్లపరాజు రు 400, పంద్రగిరి ఉమ్మన్న రు 100, కొమ్మూరి భూషణం రు 300, హనుమంతరావు రు 116, కొప్పినీడి రామన్న రు 500, అప్పారి మహాలక్ష్మి, పాముల రామస్వామి చెరి రు116లు ఆరవ రామారావు, కృష్ణమూర్తి రు 400.



సర్దార్ జంగ్ బి. ఎ. ఎఫ్ మైదానంలో ఎన్. సి. సి. తరఫున ప్రధాని నెహ్రూకు లక్ష రూపాయల చెక్కును అందజేస్తున్నప్పటి చిత్రం. ఎన్. సి. సి. డైరెక్టర్ జనరల్ మేజర్ జనరల్ వీరేందర్ సింగ్‌ను కూడా ఈ చిత్రంలో చూడవచ్చు

దేశంలో స్వర్ణకారులకు ప్రభుత్వ సహాయం

పరిశీలనలోవున్నట్టు శ్రీ జి.బి. కోటక్ ప్రకటన

పద్మాలుగు కేరట్ల నాణ్యంకల ఆభరణాల తయారీలో శిక్షణకు ఆర్థికంగా తోడ్పాటు లభిస్తుందని వివరణ

బొంబాయి, జనవరి 29—

పద్నాలుగు కేరట్ల నాణ్యంకల బంగారం ఆభరణాల తయారీలో స్వర్ణకారులకు శిక్షణ నివ్వడానికై తగు ఆర్థిక సహాయం చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా వున్నదని, బంగారం కంట్రోలు ఉత్తర్వు వల్ల దెబ్బతిన్న స్వర్ణకారులకు ఇతర విధాలుగా సహాయం చేసే విషయం కూడా పరిశీలనలో కలదని బంగారం కంట్రోలు బోర్డు అధ్యక్షుడు శ్రీ జి బి. కోటక్ నిన్న ఇక్కడ ప్రకటించారు.

శ్రీ కోటక్ నిన్న ఇక్కడ భారత వర్తక మండలి సమావేశంలో మాట్లాడుతూ, ఒక వర్గంవారు నష్టపడినప్పుడు గతంలోవారికి సహాయం చేయడానికి ప్రభుత్వం ముందుకు వచ్చిందని అన్నారు.

అదే విధంగా బంగారం కంట్రోలు ఉత్తర్వు వల్ల నష్టపడే స్వర్ణకారులకుకూడా ప్రభుత్వం సహాయం చేస్తుందనడంలో తనకు సందేహం లేదని ఆయన చెప్పారు.

లోగడ బంగారం వర్తకులు, స్వర్ణకారుల ప్రతినిధులు బంగారం కంట్రోలు బోర్డును కలుసుకొన్నప్పటికీ, వారికి ప్రభుత్వం ఏ విధంగా సహాయం చేయాలన్న విషయమై నిర్మాణాత్మకమైన సూచన ఏదీ వారు చేయలేకపోయారని ఆయన చెప్పారు.

బంగారానికి గల గిరాకి తగ్గించాలని, ధర తగ్గించాలని, దొంగ బంగారం రవాణా అరికట్టాలన్న ఉద్దేశంతో ప్రవేశపెట్టిన బంగారం కంట్రోలు ఉత్తర్వులోని నిబంధనలను సడలించడం వల్ల, దాని ముఖ్యలక్ష్యాలు దెబ్బతింటాయని, ఈ విషయం పరిశీలించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

పద్నాలుగు కేరట్ల నాణ్యంగల బంగారం ఆభరణాల తయారీకి స్వర్ణకారులకు అవసరమయిన నూతన యంత్రాల కొనుగోలులో సహకరించడానికి లఘు పరిశ్రమల సంస్థ కలదని ఆయన తెలిపారు.

బంగారం కంట్రోలు నిబంధనలు ప్రవేశపెట్టడానికి ముందు స్వల్ప దుసుముతో స్వర్ణకారుల కుటుంబాలకు చెందిన యువకులకు శిక్షణ సౌకర్యాలు కల్పిస్తున్న స్వర్ణకారుల సంఘాలను గురించి తనకు తెలుసునని ఇంకా పెక్కు సంఘాలు ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించవచ్చునని, ప్రభుత్వంవారికి తగు సహాయం చేస్తుందని ఆయన తెలియజేశారు.

బంగారం కంట్రోలు నిబంధనలపై వివరాలు కోరుతూ వర్తక మండలి అడిగిన వివిధ ప్రశ్నలకు శ్రీ కోటక్, కంట్రోలు బోర్డు కార్యదర్శి డాక్టర్ ఎన్. ఎ. శర్మ సమాధానాలు చెప్పారు.

మండలి అధ్యక్షుడు శ్రీ ప్రవీణ్‌చంద్ర గాంధి ఈ సభలో మాట్లాడుతూ, బంగారం కంట్రోలు నిబంధనల కాపీలు, డిక్లరేషన్ ఫారాలు అందరికీ లభ్యంకానందువల్ల, బంగారం వర్తకుల వద్దనున్న నిల్వల ప్రకటనకు విధించిన కాలపరిమితిని పొడిగించే విషయం సానుభూతితో పరిశీలించాలని కోరారు.

బందరు సమీపంలో సముద్రంలో మహా కూర్మం ప్రత్యక్షం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

బందరు, జనవరి 29 — బందరు రేవులో చేపల వేటకై వెళ్ళిన వారి వలలో 20 అడుగుల ఎత్తువున్న ఒక తాబేలు పడిన ఉదంతం తెలియవచ్చింది.

కాకినాడ నుంచి చేపలు పట్టడానికి వచ్చిన వారు ఒడ్డు నుంచి ఆరు మైళ్ల నీటిలోనికి వెళ్ళి వల వేశారు. ఆ వలలో చిక్కుకున్న తాబేలును అతి కష్టం మీద లాగబోయారు.

కాని, తాబేలు బలంగా నీటిలోనికి వలను లాక్కొంటోయింది. పైనుంచి వలను బలంగా లాగడంవల్ల, దాని అవయవాలు పనిచేయక బలం తప్పి ఆ కూర్మం నీటిలో తేలిందట.

ఆ తాబేలు సుమారు 20 అడుగుల ఎత్తు వున్నట్టు కన్పించగానే వలను కోసి తాబేలుకు నమస్కరించి నీటిలోనే వదలి వేశారట. వల మాత్రం పనికి రాకుండా పోయింది. వేటకు వెళ్ళిన వారు తిరిగి ఒడ్డుకు చేరుకొని పూజలు చేశారు. ఈ రేవులో ఇంత ఎత్తు, లావుగల తాబేలు కన్పించడం అందరికి ఆశ్చర్యం కలిగించింది.

"మద్యనిషేధం రద్దు దేశానికే ఓటమి"

ఎట్టి పరిస్థితులలోను అది తగదని మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా ఉద్ఘాటన

న్యూఢిల్లీ, జనవరి 29—

మద్య నిషేధం రద్దయితే, అది జాతికే ఓటమి వంటిదని, ఇండియాలో ఈ విధానం విజయవంతం కాకపోతే ప్రపంచంలో మరెక్కడా సాధ్యంకాదని కేంద్ర ప్రణాళికా మంత్రి శ్రీ గుల్జారీలాల్‌నందా నిన్న ఇక్కడ చెప్పారు.

భారత సేవక్ సమాజ్ కేంద్ర సంఘం ప్రత్యేక సమావేశంలో శ్రీ నందా ప్రసంగించారు.

ఆర్థిక పురోభివృద్ధి చెందిన దేశాలుకూడా మద్యపానం ఎక్కువయినందుకు ఆందోళన చెందుతున్నవని దీనిని అరికట్టే పద్ధతులు తెలుసుకోవాలని అవి ఆతురత చెందుతున్నవని ఆయన అన్నారు.

భారత రాజ్యాంగంలో మూల సూత్రంగా మద్య నిషేధ విధానం రూపొందింపబడిందని, దీనిని సమర్థవంతంగా అమలుజరపడమన్నదే ప్రస్తుత అత్యయిక పరిస్థితిలో సమస్య అని ఆయన చెప్పారు.

ప్రజా సంస్థలు మద్యనిషేధ విధానంపై తీవ్రప్రచార కార్యక్రమాన్ని చేపట్టాలని, గాంధీజీ దానిని ప్రారంభించినపుడు చూపిన ఆసక్తి, ఉత్సాహంలోనే ఈ ఉద్యమాన్ని ప్రారంభించాలని ఆయన ఉద్బోధించారు.

మద్య నిషేధం అమలులేని ప్రాంతాలలో ఈ కార్యక్రమాలు అమలు జరిపే విషయమై పరిశీలించి వాస్తవ పరిస్థితిని కనుగొనాలని, ఈవిధానం సమర్థవంతంగాఅమలు జరపడానికి తీసుకోవలసిన చర్యలను గూర్చి సూచించాలని శ్రీ నందా అన్నారు.

మద్య నిషేధం అమలు జరిపే విషయంలో అడ్డువచ్చే శక్తులను ఎదుర్కొనే ధైర్యం సాంఘిక కార్యకర్తలలో వుండాలని ఆయన హెచ్చరించారు.

ప్లానింగ్ కమిషన్ సభ్యుడు శ్రీ శ్రీమన్నారాయణ్ మాట్లాడుతూ, స్వచ్ఛంద సేవదళాలు ఇంటింటికి వెళ్ళి మద్యనిషేధాన్ని గురించి ప్రచారంచేసే కార్యక్రమం చేపట్టాలన్నారు.

మద్యనిషేధ చట్టం కింద నేరస్థులకు కనీసం అయిదు సంవత్సరాలు జైలు శిక్షను విధించే పద్ధతిని ప్రవేశపెట్టాలని ఆయన చెప్పారు.

మద్యనిషేధ విధానాన్ని గురించి ప్రచారం చేయడానికై భారత సేవక్ సమాజ్ కేంద్ర సంఘం పంతుకోడజి మహారాజ్ అధ్యక్షతన ఒక కమిటీని ఏర్పాటు చేసింది.

ఈకమిటీ దొంగసారా తయారుచేసేవారిని అరికట్టడానికై కొన్ని సూచనలుచేస్తూ రెండు నెలలలో ప్లానింగ్ కమిషన్‌కు ఒక వివేదికను సమర్పిస్తుంది.

బాబా షేక్‌పురి మృతి

హిమాలయాలలో నివసిస్తున్న శతాధిక వృద్ధుడు

కట్మండూ, జనవరి 29 — హిమాలయాలలో నివసిస్తున్న బాబాషేక్‌పురి నిన్న మృతి చెందాడు. ఆయన వయస్సు 137 సంవత్సరాలు.

బాబా అసలు పేరు గోవింద భారతీదాస్. దక్షిణ మలబార్ ఆయన జన్మస్థానం ప్రపంచ పర్యటన చేసిన తర్వాత తన నూరవ ఏట నేపాల్ వచ్చి ఖట్మండూ సమీపంలో వున్న షేక్‌పురి కొండపై నివాసాన్ని ఏర్పరచుకొన్నాడు.

సింహళంలోని పెట్రోల్ సంస్థలు

నష్టపరిహారం చెల్లించడానికి మంత్రివర్గం నిర్ణయం

కొలంబో, జనవరి 29—సింహళం పెట్రోలియం సంస్థ స్వాధీనం చేసుకొన్న అమెరికన్ పెట్రోల్ కంపెనీలకు నష్టపరిహారం చెల్లించే సమస్యను గురించి సింహళ మంత్రివర్గం నిన్న మధ్యాహ్నం చర్చలు జరిపింది.

సింహళం పెట్రోలియం చట్టంక్రింద అమెరికన్ కంపెనీలకు నష్టపరిహారాన్ని చెల్లింపగలమని ప్రధాని శ్రీమతి సిరిమావో బండార నాయకే అమెరికన్ రాయబారికి తెలియజేయగలరట.

ఫిబ్రవరి ఒకటవ తేదీలోపల నష్టపరిహారాన్ని చెల్లించనట్టయితే తామువేసే సహాయాన్ని నిలిపివేయగలమని అమెరికా హెచ్చరిక చేసింది.

ఇండియా-జపాన్ స్నేహ సంబంధాలు

జపాన్ రాయబారి వివరణ

మంగళూరు, జనవరి 29 — ఇండియాలోని జపాన్ రాయబారి డాక్టర్ కొటోమట్సుర్రైర నిన్న ఇక్కడొక సన్మాన సభలో ప్రసంగిస్తూ జపాన్, భారత దేశాల మధ్య సుహృద్భావ సంబంధాలు ఉన్నాయని చెప్పారు.

మంగళూరు పురపాలక సంఘం ఈ సన్మాన సభను ఏర్పాటు చేశారు.

నృత్య పారిశ్రామిక శిక్షణ కేంద్రం సంద

"చైనా శాంతి మంత్రాలకు మనం మోసపోరాదు"

రక్షణ నిధికి విరివిగా విరాళా లివ్వాలని రాజమండ్రి సభలో ముఖ్యమంత్రి విజ్ఞప్తి

రాజమండ్రి, జనవరి 28—

రక్షణ నిధి సేకరణలో ఆంధ్రప్రదేశ్ జిల్లా లన్నింటిలోను తూర్పు గోదావరి జిల్లా అగ్రస్థానం పొందినదని ముఖ్యమంత్రి శ్రీ సంజీవ రెడ్డి నేడిక్కడ ఒక బహిరంగ సభలో ప్రకటించారు.

తూర్పు గోదావరి జిల్లాలో రక్షణ నిధికి 31 లక్షల రూపాయలు సేకరించారు.

విజయవాడ పట్టణంకంటె రాజమండ్రిలో ఎక్కువ రక్షణ నిధి సేకరించారని ముఖ్యమంత్రి కొనియాడారు.

రాజమండ్రి మునిసిపల్ చైర్మన్ శ్రీ నిడమర్తి నరసింహం ముఖ్యమంత్రికి స్వాగతం చెబుతూ పట్టణంలో మూడు లక్షల రూపాయల రొక్కం, 737 గ్రాముల బంగారం రక్షణ నిధికి వసూలైనదని తెలియజేశారు. ఈ మొత్తంలో నేడు ముఖ్యమంత్రికి అందజేస్తున్న రెండు లక్షల రూపాయలు కూడ వున్నవి.

రాజానగరం సమితి ప్రాంతం నుంచి 75 వేల రూపాయలు సేకరించినట్టు ఆ సమితి అధ్యక్షుడు ప్రకటించారు.

సీతానగరం సమితి అధ్యక్షుడు శ్రీ చిట్టూరి ప్రసాదరావు తమ సమితి ప్రాంతంలో 28 వేల రూపాయలు, 2,500 గ్రాముల బంగారం సేకరించినట్టు ప్రకటించారు.

కోరుకొండ సమితి పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ ఉల్లి సత్యనారాయణ 38,441 రూపాయలు, 142½ గ్రాముల బంగారం సేకరించినట్టు ప్రకటించారు.

ఆ బహిరంగ సభలో కొంత రొక్కం, బంగారం సేకరించడం జరిగింది.

బహిరంగ సభలో శ్రీ సంజీవరెడ్డి ప్రసంగిస్తూ సరిహద్దు సమస్యపై శాంతి ప్రతిపాదనలను విశ్వసించరాదని, సరిహద్దు సంఘర్షణల ప్రారంభంలో మనకు సంభవించిన అపజయాలను విస్మరించరాదని ఉద్ఘాటించారు.

మన అభివృద్ధి పథకాలలో కోత పెట్టకుండానే ఆయుధోత్పత్తి నిర్విరామంగా కొనసాగాలని శ్రీ సంజీవరెడ్డి అన్నారు

ఆత్యయిక పరిస్థితి వున్నంతకాలం దేశశక్తితో కొత్త పన్నులను చెల్లించాలని, రక్షణ నిధికి విరాళా లివ్వాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఒడిశా కృషికి వ్యతిరేకంగా రహస్య ప్రచారం చేస్తున్న వారిపైన అధిక ధరలకు విక్రయిస్తున్న, వ్యాపారులపైన, ప్రభుత్వం రక్షణ చట్టం కింద చర్యలు తీసుకొనవలసి వుంటుందని శ్రీ సంజీవరెడ్డి హెచ్చరించారు

ఈ బహిరంగ సభ ముగిసిన వెంటనే ముఖ్యమంత్రి కొత్తపేట వెళ్ళారు

ఫిబ్రవరి 4 వ తేదీన శ్రీ సంజీవయ్య కృష్ణాజిల్లా పర్యటన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

బందరు, జనవరి 28—కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ దామోదరం సంజీవయ్య, ఆయుధోత్పత్తి శాఖ మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య, మాజీ మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు ప్రభృతులు ఫిబ్రవరి 4 వ తేదీన కృష్ణా జిల్లాలో పర్యటిస్తారు.

వారు నాలుగవ తేదీ ఉదయం గుంటూరులో బయలుదేరి కంకిపాడు, ఆకునూరు, ఉయ్యూరు, మంటాడ, కనుమూరు, కురుమద్దాలి పామర్రు, నిమ్మకూరు, విడుమోలు, తలశకూరు, గూడూరు సభలలో ప్రసంగించి మధ్యాహ్నం 3-00 గంటలకు బందరు వస్తారు.

ఆ రోజు సాయంత్రం 5-00 గంటలకు బందరులో నాయకులను ఉరేగిస్తారు. తర్వాత బహిరంగ సభ జరుగుతుంది.

రష్యా రక్షణ మంత్రికి ఇండియా ఆహ్వానం

న్యూఢిల్లీ, జనవరి 28— ఇండియా పందర్శించవలసిందిగా భారత ప్రభుత్వం సోవియెట్ రక్షణమంత్రి మార్షల్ మాలినోవస్కీని ఆహ్వానించినట్టు నేడిక్కడ తెలియవచ్చింది.

మార్షల్ మాలినోవస్కీ ఇండియా మీదుగా ఇండోనీసియా వెడతారు.

ఇండోనీసియా వెళ్ళేటప్పుడుకాని, వచ్చేటప్పుడు కాని ఇండియాలో కొద్ది రోజులు గడపవలసిందిగా రక్షణ మంత్రి శ్రీ చవాన్ మార్షల్ మాలినోవస్కీని ఆహ్వానించారు.

బళ్ళారిలో శ్రీ త్యాగరాజ ఆరాధనోత్సవాలు

బళ్ళారి, జనవరి 29—శ్రీ త్యాగరాజ స్వామి ఆరాధనోత్సవాలు స్థానిక శ్రీ నగరేశ్వరస్వామి దేవాలయంలో 16 వ తేదీ నుంచి 20 వ తేదీవరకు అయిదురోజులపాటు జరిగాయి.

శ్రీ వెంకటేశ్వర సంగీత సాహిత్య కళా పోషక సమితి ఈ ఉత్సవాలను నిర్వహించింది.

అయిదు రోజులపాటు సంగీత కచ్చేరీలు హరికథలు. మొదలగు కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.



మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్‌కు తెనాలి పురపాలక సంఘంవారు ఇటీవల పౌర సన్మానం జరిపినప్పటి చిత్రం. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి, చైర్మన్ శ్రీ తవ్వా శ్రీరాములు, జిల్లా కలెక్టర్ శ్రీ శ్రావణ కుమార్‌లను కూడా ఈ చిత్రంలో చూడవచ్చు

జగ్గయ్యపేటలో ఆర్. టి. సి. డిపోకు ప్రారంభోత్సవం

శ్రీ ఆర్. డి. కటారిచే

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, జనవరి 28—ఇక్కడికి 45 మైళ్ళ దూరంలోగల జగ్గయ్యపేటలో బస్సు డిపోకు రోడ్డు ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ అధ్యక్షుడు అడ్మిరల్ కటారి నేటి సాయంత్రం ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంలో ఆయన ప్రసంగిస్తూ ఆర్. టి. సి. ని సమర్థంగా నిర్వహించడంలో ప్రజలు, పత్రికలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ డిపోలో 25 బస్సులు వుండడానికి సౌకర్యం కలదని ఆయన చెప్పారు.

ఆర్. టి. సి వైస్ చైయిర్మన్ శ్రీ ఎన్. భగవాన్‌దాసు ప్రసంగిస్తూ, ఇది వరకు జగ్గయ్యపేటలో బస్సులు నిలవవుండడానికి అవకాశం లేనందున ప్రయాణీకులకు చాలా ఇబ్బందులు కలిగేవని, ఇక ఆ ఇబ్బందులు తొలగిపోగలవని అన్నారు.

ఆర్. టి. సి. చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ వి. పి. రామారావు స్వాగతం చెప్పారు.

దివిజనల్ కంట్రోలర్ శ్రీ జె. అప్పారావు అభివందనాలతో సమావేశం ముగిసింది.

ప్రారంభోత్సవ సభకు విజయవాడ సబ్‌కలెక్టర్ శ్రీ ఎస్ వి గిరి, ముక్త్యాల రాజా, శ్రీ వి ఆర్, జి కె ఎమ్ ప్రసాద్, శాసన సభ్యుడు శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావు ప్రభృతులు హాజరైనారు.

కోయంబత్తూరులోని ఒక బ్యాంకిలో ఒక దొంగ పదిరూపాయల కరెన్సీనోట్ యిచ్చిన వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు

గణిత శాస్త్రంలో సిద్ధాంతాలు

ఉమర్ ఖయ్యాం కనుగొన్నట్టు సోవియెట్ పత్రిక వెల్లడి

మాస్కో, జనవరి 29—గణిత శాస్త్రంలోని ఒక ముఖ్యమైన సిద్ధాంతాన్ని మొట్టమొదటగా కనుగొన్నది సర్ ఇజాక్ న్యూటన్ అని ఇప్పటి వరకు అందరూ అనుకొంటున్నారని అయితే వాస్తవానికి ఆ సిద్ధాంతాన్ని 12 వ శతాబ్దంలో జీవించివున్న పర్షియన్ కవి ఉమర్ ఖయ్యాం కనుగొన్నాడని ఒక సోవియెట్ పత్రిక వ్రాసింది.

ఖయ్యాం అల్‌జీబ్రా, సిద్ధాంతాలను పర్షియన్ భాషనుంచి రష్యన్‌భాషలోకి అనువదించిన మాస్కో పండితుడు శ్రీ బి వరోజెన్ ఫీల్డ్ ఈ విషయాన్ని కనుగొన్నారని, శ్రీ ఖయ్యాం తన మరొక రచనలో ఒక కొత్త సిద్ధాంతాన్ని సేర్కొన్నట్టు ప్రాశాడని శాస్త్రజ్ఞుడు ఈ రచన ప్రతి కోసం అన్వేషిస్తున్నారని పత్రిక తెలియజేసింది

"ఈ పరిస్థితులలో చైనాతో యుద్ధ ప్రసక్తి తగదు" : హోమ్ మంత్రి శ్రీ శాస్త్రి వివరణ

భోపాల్, జనవరి 28—

"ఇప్పటి పరిస్థితులలో" చైనాతో యుద్ధం చేయాలని ఎవరైనా చెప్పడం అవివేకమని కేంద్ర హోం మంత్రి శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి నేడిక్కడ నిశితంగా విమర్శించారు.

ఇక్కడ భారీ విద్యుత్పరికరాల ఫ్యాక్టరీ ఉద్యోగుల సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ, అయితే రక్షణ సన్నాహాలను చురుకుగా సాగించరాదని దీని అర్థం కాదని స్పష్టం చేశారు.

"మనం వివేకంతో ప్రవర్తించి, ఎలాంటి ప్రమాదాన్ని అయినా ఎదుర్కొనడానికి వీలుగా మన బలాన్ని పెంపొందించుకోవా" లని ఆయన చెప్పారు.

కొలంబో ప్రతిపాదనలను గురించి ఆయన వివరించి, అవి ఇండియాకు ప్రయోజనకరమైనవని చెప్పారు.

ఈ ప్రతిపాదనలను ఆమోదించడంవల్ల

స్వామి వివేకానంద

రష్యన్ ప్రజలకు ప్రియతముడని ప్రసిద్ధ విద్యావేత్త శ్రీ ఫెడోసియేవ్ ప్రశంస

మాస్కో, జనవరి 28— భారత ప్రజలలో జాతీయోత్తేజాన్ని మేల్కొల్పిన చిహ్నంగా భారతీయ తత్వవేత్త, మత ప్రవక్త స్వామి వివేకానందుని పేరు రష్యన్ ప్రజలకు ప్రియతమమైనదని సోవియట్ విద్యావేత్త వయెటర్ ఫెడొసిఏవ్ మొన్న ఇక్కడ ఉద్ఘాటించినట్టు "టాస్" ప్రకటించింది.

సోవియెట్ సైన్సెస్ అకాడమీకి చెందిన ఆసియా ప్రజా సంస్థలో స్వామి వివేకానంద శత జయంతి సందర్భంగా ఏర్పాటయిన ప్రత్యేక సమావేశంలో శ్రీ ఫెడోసిఏవ్ ప్రసంగించారు. ఈ సమావేశానికి హాజరయిన రష్యాలోని ప్రముఖ చరిత్రకారులు, విద్యావేత్తగా, మానవతావాదిగా, తత్వవేత్తగా, శాస్త్రజ్ఞునిగా వివేకానందుని జీవితంపై ఈ సభలో జరుపబడిన నాలుగు నివేదికలను విన్నారు.

కొలంబో సూచనలపై ఇండియా వైఖరి

ప్రిన్స్ నరోదమ్ సిహనౌక్ హర్షం: ప్రధాని నెహ్రూ నాయకత్వానికి జోహార్లు

న్యూఢిల్లీ, జనవరి 28—

భారత-చైనా సరిహద్దు వివాదం శాంతియుత పరిష్కారానికి కొలంబో సూచించిన ప్రతిపాదనలపట్ల ఇండియా ప్రదర్శించిన వైఖరికి కంబోడియా అధినేత ప్రిన్స్ నరోదమ్ సిహనౌక్ నేడిక్కడ హర్షం వెలిబుచ్చారు.

నేటి సాయంత్రం ఎర్రకోటలో తనకు జరిగిన పౌర సన్మానంలో ప్రసంగిస్తూ ఈ వివాదం కంబోడియాలో తీవ్ర విచారాన్ని కలిగించిందని ఆయన అన్నారు.

భారత రాజనీతిజ్ఞులు తమ వివేకంతో ఈ వివాదానికి సంతృప్తికరమైన పరిష్కార మార్గాన్ని కనుగొనగలరని తాను గట్టిగా విశ్వసిస్తున్నానని సిహనౌక్ అన్నారు.

ఈ సందర్భంలో ప్రధాని నెహ్రూ ప్రసంగిస్తూ, ఇండియా-కంబోడియాల మధ్య ప్రాచీనకాలంనుంచి స్నేహ సంబంధాలు కలవని, ప్రిన్స్ నరోదమ్ ఇండియా పర్యటన ఉభయ దేశాలు మరింత సన్నిహితంగా రావడానికి దోహదం తగలడమే కాకుండా [illegible] నని అన్నారు.

ఈ సందర్భంలో ఢిల్లీ మేయర్, శ్రీ నూరుద్దీన్ అహ్మద్ దంతంతో తయారు చేసిన ఏనుగును ప్రిన్స్ సిహనౌక్‌కు బహూకరించారు

ప్రధాని నెహ్రూ రాజనీతిజ్ఞతను ప్రశంసిస్తూ ప్రిన్స్ నరోదమ్ సిహనౌక్ ఇలా అన్నారు:

"వ్యక్తిగతంగా శ్రీ నెహ్రూకు నేను చాలా ఋణపడి వున్నాను. ఆయన బోధనలను మననం చేసుకొనడంద్వారా, ఆయన సలహాలను అనుసరించడం ద్వారా నేను నా విధానాలను నిర్ణయించుకొనగలిగాను ఆ విధానాలను అనుసరించడం ద్వారా కంబోడియా స్వాతంత్ర్యాన్ని పదిలం చేసుకొని గౌరవించబడుతున్నది.

"మన పొరుగు దేశాలలో జరుగుతున్న పరిస్థితిచూస్తే మనంకూడా ఏదో ఒక శక్తికూటంలో చేరివుంటే మన స్వాతంత్ర్యానికి తీవ్రనష్టం వాటిల్లి వుండేదని స్పష్టమౌతున్నది."

భారత చైనా సరిహద్దు వివాదాన్ని గురించి ప్రస్తావిస్తూ ఇలా అన్నారు:

"ఈ సమస్య శాంతియుతంగా పరిష్కారమయ్యే నిమిత్తం దోహదం చేయడానికి కంబోడియా ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుంది."

కంబోడియా, ఇండియాల మధ్య సన్నిహిత సంబంధాలు కలవని, కంబోడియాలో అనేక నగరాలకు, స్థలాలకు భారతీయ పేర్లు వున్నవని శ్రీ నెహ్రూ అన్నారు. ఉదాహరణకు కంబోడియాలో "అయోధ్య" అనే పేరుతో ఒక పట్టణం వున్నదని శ్రీ నెహ్రూ అన్నారు. దీన్ని బట్టి ప్రాచీనకాలంలో ఉభయ దేశాల మధ్య ఎలాంటి సన్నిహిత సంబంధాలు ఉన్నాయో ఊహించవచ్చునని ఆయన ఉద్ఘాటించారు.

ప్రిన్స్ నరోదమ్ సిహనౌక్ శాంతికి గొప్ప కృషి చేశారని శ్రీ నెహ్రూ ప్రశంసించారు.

కాలకోట ప్రాంతంనుంచి పంజాబ్‌కు లాభనష్టాలు లేని వర్తకానికి ప్రభుత్వం అంగీకరించినట్టు పంజాబ్ హోంమంత్రి శ్రీ మోహన్ లాల్ చెప్పారు.

కొలంబో ప్రతిపాదనలు

ఇండియా ఆమోదం సిరిమావోకు నివేదన

కొలంబో, జనవరి 28— కొలంబో ప్రతిపాదనలకు ఇండియా తన అంగీకారాన్ని సిరిమావో ప్రధాని శ్రీమతి సిరిమావో ఇండోనీషియా రాయబారికు, భారతదేశ హైకమిషనర్ శ్రీ బి కె కపూర్ ద్వారా తెలియజేసినట్టు నేడిక్కడ తెలియవచ్చింది

శ్రీ కపూర్ నేడు శ్రీమతి సిరిమావోను కలుసుకొన్నారు

కొలంబో ప్రతిపాదనలను, ఆ రాష్ట్రాల వివరణలను కలసి మొత్తంగా ఇండియా సమ్మతిని ఒకటి, రెండు రోజులలో శ్రీమతి బండార నాయకేకు ప్రభుత్వం తెలియజేస్తుందని ప్రధాని నెహ్రూ గత వారంలో పార్లమెంట్‌లో చెప్పారు.

ఇది ఇలా వుండగా ఈ ప్రతిపాదనలపై పెకింగ్ చేసిన వ్యాఖ్యానాలవల్ల ఇక్కడ రాజకీయ వర్గాలు కొంత నిరుత్సాహ పడుతున్నాయి. కొలంబో సభ ప్రతిపాదనలు, వాటి వివరణలు ఉభయ దేశాల సంప్రతింపులు జరపడానికి మార్గాన్ని సుగమం చేయగలవని ప్రారంభంలో ఆశించినప్పటికీ, పెకింగ్ వ్యాఖ్యలు ఈ వర్గాలలో గందరగోళం సృష్టించింది.

తాము చేసిన వ్యాఖ్యలను అమలు జరపవలసిందిగా ఒత్తిడి చేయరాదని పెకింగ్‌ను శ్రీమతి సిరిమావో బండారనాయకే కోరుతున్నట్టు తెలుస్తున్నది.

పామర్రు హిందీ ప్రేమీ మండలి

పామర్రు, జనవరి 29— ఇటీవల శ్రీ కోగంటి దుర్గామల్లికార్జునరావు అధ్యక్షతన స్థానిక హిందీప్రేమీమండలి సాధారణ సభ్యుల సమావేశం జరిగింది. రాబోవు సంవత్సరానికి ఈ కింది కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు:

అధ్యక్షుడు: శ్రీ కోగంటి దుర్గామల్లికార్జునరావు, కోశాధికారి: శ్రీ బొమ్మా రెడ్డి అర్జునరెడ్డి, కార్యదర్శి: శ్రీ గడియారం సుబ్రహ్మణ్యం; సభ్యులు: శ్రీ యు తు లు మిక్కిలినేని సుబ్బారావు, రొంపిచర్ల సింగరాచార్యులు, మారుతి కుటుంబరావు, మున్నంగి కుటుంబరెడ్డి, బొమ్మా రెడ్డి బుచ్చిరెడ్డి, చెరుకూరి సూర్యాజీరావు.

"గృహ నిర్మాణ సంస్థ కార్యకలాపాలు జిల్లాలకు విస్తరణ"

'ఉద్యోగనగర్'ను ప్రారంభిస్తూ ఆర్థిక మంత్రి సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 28—గృహ నిర్మాణ సంస్థవారు చౌక అద్దె నిర్మాణ పథకం క్రింద నిర్మించిన 23 బ్లాకులకు రాష్ట్ర ఆర్థిక మంత్రి నేడిక్కడ ప్రారంభోత్సవం జరిపారు.

ఈ గృహాల నిర్మాణం 1960 లో ప్రారంభమైనది. దానికి మొత్తం 12.50 లక్షల రూపాయలు వ్యయమైనది. ఈ కాలనీ ఉద్యోగనగర్ అని పిలుస్తారు.

ఈ సందర్భంలో ఆర్థిక మంత్రి ప్రసంగిస్తూ గృహ నిర్మాణ సంస్థవారి పథకం తక్కువగా వున్నదని, ఇది జిల్లాలకు విస్తృతమైతే అందరికీ అనుకూలంగా వుంటుందని అన్నారు.

ఈ బ్లాకులలో నెలకు 50 రూపాయలు, 70 రూపాయలు అద్దె వసూలు చేస్తారు. ఈ బ్లాకులు మధ్య తరగతి ఉద్యోగులకు మాత్రమే అందుబాటులో వున్నవని, తక్కువ తరగతి, కార్మిక వర్గాలకు కూడా అందుబాటులో వుండే విధంగా తక్కువ ఖర్చుతో ఇళ్ళు నిర్మించే విషయమై గృహ నిర్మాణ సంస్థ, ఇంజనీర్లు ఆలోచించాలని శ్రీ బ్రహ్మానందరెడ్డి సూచించారు.

మునిసిపల్ వ్యవహారాల మంత్రి శ్రీ ఆలపాటి వెంకటరామయ్య కూడా ఈ సభలో ప్రసంగించారు.

గృహ నిర్మాణసంస్థ చైర్మన్ శ్రీ రాఘవ రెడ్డి నివేదిక సమర్పిస్తూ ఈ ఇళ్ళ నిర్మాణానికి ప్రభుత్వం కొన్ని ప్రత్యేక సూచనలు చేస్తున్నదని వాటి ప్రకారం నిర్మించడంవల్ల ఎక్కువ ఖర్చు చేయవలసి వస్తున్నదని అన్నారు.

1963-64 వ సంవత్సరపు బీహార్ ప్రభుత్వం బడ్జెట్టును ఫిబ్రవరి 6 వ తేదీన అసెంబ్లీలో ప్రవేశపెడతారని పాట్నా వార్త.

"విద్యావిధానంపై ప్రభుత్వం ప్రత్యక్ష అజమాయిషీ తగదు"

అది సహజంగా వికసించాలని విజయవాడ సభలో మంత్రి శ్రీ పి.వి.జి. రాజు వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) విజయవాడ, జనవరి 28—

విద్యావిధానాన్ని ప్రభుత్వం ప్రత్యక్షంగా అదుపులో పెట్టడం తగదని, కాథలిక్‌లు మొదలైన మతవర్గాలు విద్యాభివృద్ధికి స్వచ్ఛందంగా చేస్తున్న కృషిని ప్రోత్సహించడమే ప్రభుత్వం వుద్దేశమని ఆంధ్రప్రదేశ్ విద్యా మంత్రి శ్రీ పి వి. జి రాజు నేడిక్కడ స్పష్టంచేశారు.

ఆయన నేడిక్కడ లయోలా కాలేజి వార్షికోత్సవానికి అధ్యక్షత వహిస్తూ విద్యావేత్తలకుపాండిత్యం అవసరం లేదని, విద్యారంగం అవసరాలను తెలుసుకొనడం ముఖ్యమని అన్నారు.

విద్యాభివృద్ధివల్ల తనకు అదినుంచి ఆహారమైన శ్రద్ధాసక్తులు కలవని, తమ కుటుంబం మొదటినుంచి విజయనగరంలో విద్యాభివృద్ధికి ఎంతో కృషిచేస్తూ వచ్చిందని ఆయన చెప్పారు.

సంజీవయ్య మంత్రివర్గంలో తాను విద్యాశాఖ కావాలని కోరానని, అప్పుడు కొన్ని పరిస్థితులవల్ల తనకు విద్యాశాఖ కాక, ఆరోగ్యశాఖ లభించినదని ఆయన చెప్పారు.

ఇప్పటికి 107 సంవత్సరాల క్రితం 1857 లో తమ కుటుంబానికి చెందిన శ్రీ విజయానంద గజపతి విజయనగరంలో ఒక మిడిల్ స్కూలు, హైస్కూలు స్థాపించారని ఆయన చెప్పారు.

విద్యాశాఖకు విద్య విధానాల విషయంలో అభిమాన, దురభిమానాలు తగవని, విద్యాభివృద్ధి, విద్య విధానాల విషయంలో ఆ యా సంస్థలకు, మైనారిటీ వర్గాలకు తగిన స్వేచ్ఛ నివ్వాలని ఆయన అన్నారు.

సోషలిస్టు దృక్పథానికి, ప్రజాస్వామ్య దృక్పథానికి చాలా తేడా వున్నదని, సోషలిస్టు సిద్ధాంతం ఆర్థిక సమానత్వం కావాలని చెబుతుందని, కాని విద్యారంగంలో సమానత్వం అంటూ సాధించలేమని ఆయన చెప్పారు.

మన ప్రాచీన సంస్కృతీ సంప్రదాయాలను విస్మరించరాదని, సాంస్కృతిక వారసత్వంగల వర్గాలను ప్రోత్సహించాలని ఆయన చెప్పారు.

మన దేశంలో శేథలిక్కులు, విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నారని ఆయన చెబుతూ, ఈ విషయంలో ఇలాంటి మైనారిటీ వర్గాల కృషిని ప్రోత్సహించడం ప్రభుత్వం విధానమని అన్నారు.

సాంస్కృతి సంప్రదాయాలుగల వర్గాలు విద్యాభివృద్ధికి చేసే కృషిని ప్రభుత్వం ప్రోత్సహించినప్పటికీ, వారు కేవలం తమ కోసం, తమ వర్గంకోసం మాత్రమే గాక, మొత్తం సమాజాభివృద్ధికి కృషి చేయాలని ఆయన అన్నారు.

చైనా దురాక్రమణ

చైనా దురాక్రమణను గురించి ఆయన ప్రస్తావించి, భారతీయులు అపూర్వమైన జాతీయ సమైక్యాన్ని చూపడంవల్లనే చైనా యుద్ధ విరమణ చేసిందని, మనం అనుసరిస్తున్న ప్రజాస్వామిక విధానం మనలో జాతీయ సమైక్యాన్ని సాధించిందని విశదీకరించారు.

ఎన్నికైన పార్లమెంటు సభ్యులు, శాసన సభ్యులు ప్రజాభిప్రాయానికి పూర్తిగా ప్రాతినిధ్యం వహిస్తారని భావించడం పొరపాటని, ఒక్కొక్కప్పుడు వారు విజ్ఞానులైన ప్రజలకంటె అజ్ఞానులైన ప్రజలకే ప్రాతినిధ్యం వహించడం కద్దని ఆయన అన్నారు.

పదవులలో వున్నవారు తమ ప్రత్యర్థుల ప్రాంతాలలో కూడా ప్రజా సౌకర్యాలు కల్పించాలని, కేవలం వారిపట్ల విద్వేషంతో ప్రజలకు ఆసౌకర్యం కల్పించరాదని ఆయన చెప్పారు.

విద్యార్థులు సన్నీలం, క్రమశిక్షణ అలవరచుకొనాలని ఆయన ఉద్బోధించారు.

రాష్ట్రంలోని విద్యాసంస్థ లన్నింటిలో లయోలా కాలేజి ఉత్తమమైనదని ఆయన ప్రశంసించారు.

సభారంభంలో మంత్రి లయోలా కాలేజి స్థాపకుడు పాదర్ దేవయ్య చిత్రపటాన్ని ఆవిష్కరిస్తూ, ఆయన ఉత్తమ గుణగణాలను విద్యార్థులు అలవరచుకొనాలని ఉద్బోధించారు.

అంతకు పూర్వం ప్రిన్సిపాల్ ఫాదర్ గోర్డన్ స్వాగతం చెబుతూ లయోలా కాలేజీ స్థాపించబడిన ఈ తొమ్మి దేళ్ళలోను సాధించిన అభివృద్ధిని వివరించారు. గత సంవత్సరం తమ కాలేజీ నుంచి బి. కామ్ పరీక్షకు వెళ్ళిన విద్యార్థులు నూటికి నూరుగురు ఉత్తీర్ణులైనారని ఆయన వివరించారు.

ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు మంత్రి శ్రీ పి. వి. జి. రాజు బహుమతులు పంచిపెట్టారు.

విద్యార్థి సంఘం అధ్యక్షుడు శ్రీ జి శివరామ ప్రసాద్ స్వాగత వచనాలతో

ఇండియా-చైనా వివాదం :

ఢిల్లీ వైఖరిపట్ల రష్యా సానుభూతి

-శ్రీ ఆర్. కె. నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, జనవరి 28—

భారత-చైనా సరిహద్దు వివాదం పట్ల, కొలంబో ప్రతిపాదనల పట్ల ఇండియా వైఖరిని సోవియెట్ నాయకులు సానుభూతితో అవగాహన చేసుకొన్నారని విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ ఆర్. కె. నెహ్రూ నేడిక్కడ తెలియజేశారు.

సోవియెట్ ప్రభుత్వం ఆహ్వానంపై మాస్కో సందర్శించి ఆయన నిన్న ఇక్కడకు వచ్చారు.

ఆయన నేడిక్కడ పత్రికలవారు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ సరిహద్దు సమస్య శాంతియుతంగా పరిష్కారం కావాలని సోవియెట్ ప్రభుత్వం నొక్కివక్కాణిస్తున్నదని ఆయన అన్నారు.

వివాదాలను శాంతియుతంగా పరిష్కరించుకొనడానికి భారత ప్రభుత్వం ఎల్లప్పుడూ సుముఖంగా వుంటుందని, అయితే ఆశాంతియుత పరిష్కారం ఇండియా గౌరవ ప్రతిష్ఠలకు, ప్రాదేశిక సమగ్రతకు భంగం కలగకుండా వుండాలని శ్రీ ఆర్. కె. నెహ్రూ సోవియెట్ నాయకులకు వివరించారు.

ఇండియా అలీన విధానాన్ని, శాంతియుత సహజీవన సిద్ధాంతాన్ని అమలు జరపడం ద్వారా ప్రపంచ శాంతికి అమూల్యమైన సేవ చేస్తున్నదని రష్యన్ నాయకులు అనేక సందర్భాలలో ప్రశంసించారని శ్రీ నెహ్రూ వెల్లడించారు.

అలీన విధానానికి ఇండియా స్వస్తి చెప్పిందని, పాశ్చాత్య రాజ్యకూటం వైపు మొగ్గుచూపిందని చైనా చేస్తున్న వాదనతో రష్యా ఏకీభవించడంలేదు.

శ్రీ ఆర్. కె. నెహ్రూ రష్యా పర్యటన సందర్భంలో భారత-చైనా సరిహద్దు వివాదం పూర్వాపరాలను గురించి, కొలంబో సభ ప్రతిపాదనలను గురించి, వాటిపై ఇండియా, చైనా ప్రభుత్వాల వైఖరిని గురించి రష్యా నాయకులకు వివరించారు.

కొలంబో సభ నిర్మాణాత్మకమైన ప్రతిపాదనలు చేసిందని, ఆ ప్రతిపాదనలను ఇండియా ఆమోదించిందని రష్యన్ నాయకులు ప్రశంసించారు.

ఆర్థిక, వర్తక, సాంస్కృతిక, శాస్త్రీయ రంగాలలో ఇండియా, రష్యాల మధ్య సహకారాన్ని గురించి శ్రీ నెహ్రూ సోవియెట్ నాయకులతో సంభాషణలు జరిపినట్టు కూడా తెలుస్తున్నది.

ఇండియాకు అవసరమైన ప్రత్యేక పరికరాలను గురించి శ్రీ నెహ్రూ రష్యన్ నాయకులతో చర్చలు జరిపినట్టు తెలుస్తున్నది.

ఈ విషయా లన్నింటిలోను రష్యా వైఖరి సంతృప్తికరంగా వున్నట్టు చెప్పబడుతున్నది.

ఉభయ దేశాల మధ్య సంబంధాలు మరింత బలపడాలని రష్యా నాయకులు అభిలషిస్తున్నారట. ఇండియా సూచనలను రష్యా సూత్రప్రాయంగా ఆమోదించిందని అయితే వాటిని వివరాలపై నిపుణుస్థాయిలో చర్చలు జరగాలని వారు సూచించారని శ్రీ నెహ్రూ అన్నారు.

సరిహద్దు వివాదంపై చైనా-ఇండియా చర్చలు

పీపుల్స్ డెయిలీ సూచన

హాంగ్‌కాంగ్, జనవరి 29— చైనా-ఇండియా సరిహద్దు వివాదాన్ని పరిష్కరించడానికి [illegible] చర్చలే మార్గమని చైనీస్ కమ్యూనిస్టు పార్టీ పత్రిక "పీపుల్స్ డైలీ" నిన్న తన సంపాదకీయం ప్రాసినదని నవచైనా వార్తాసంస్థ ప్రకటించింది.

ఈ ముఖాముఖి చర్చలు జరగడానికి వీలుగా కొలంబో ప్రతిపాదనలపట్ల వ్యవహరించాలని చైనా ప్రభుత్వం తన సుముఖతను ప్రకటించగలదని ఆ పత్రిక పేర్కొన్నది.

చైనీస్ సైనికులు త్వరలోనే 1962 సెప్టెంబర్ ఎనిమిదవ తేదీనాటి శ్రేణికి అవతలకు వెళ్ళిపోగలరని, ఇది సరిహద్దుల పొడవునా జరుగగలదని ఆ పత్రిక తెలియజేసింది.

వివాదగ్రస్తమైన కొన్ని ప్రాంతాలను ఖాళీగా వదలివేయడానికి చైనా సంసిద్ధంగా వున్నదని, అంతేకాకుండా ఈ ప్రాంతాలలో పెకింగ్ పౌరగస్తీకేంద్రాలను కూడా నెలకొల్పదని అయితే ఇండియా మాత్రం ఈ ప్రాంతాలలో కవ్వింపు చర్యలను జరపకుండా వుండాలని పత్రిక వివరించింది.

న్యూయార్క్ కాటన్

న్యూయార్క్, జనవరి 28—

ఓపెనింగ్	...	34.55
క్లోజింగ్	...	34.56

ప్రారంభమైన సభ, కార్యదర్శి శ్రీ కె. పాండురంగారావు అభివందనాలతో ముగిసింది.

సభకు లెజిస్లేటివ్ కౌన్సిల్ ఉపాధ్యక్షులు శ్రీ జి. ఎస్. రాజు, ఏలూరు కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీ డి. ఎస్. సుబ్రహ్మణ్యం ప్రభృతులు హాజరైనారు.

విద్యాశాఖ మంత్రికి ఎక్స్‌టీచర్ మేనేజర్ల సంఘం వినతిపత్రం

స్కూళ్ళను తిరిగి స్వాధీనం చేయాలని అభ్యర్థన

విజయవాడ, జనవరి 28—ఆంధ్రప్రదేశ్ ఎక్స్ టీచర్-మేనేజర్ సంఘం అధ్యక్షులు శ్రీ ఎన్. సీతయ్య, కార్యదర్శి శ్రీ కొత్తపల్లి సీతారామయ్య, తదితరులు విద్యా శాఖ మంత్రి శ్రీ పి. వి. జి. రాజును నేడిక్కడ కలుసుకొని ఒక మెమొరాండం సమర్పించారు.

పరీక్షాధికారులు ప్రభుత్వం ఉత్తర్వులకు వ్యతిరేకంగా ఎయిడెడ్ మేనేజిమెంట్స్‌ను ఎలా స్వాధీనంచేసుకొన్నదీ వారు ఆ మెమొరాండంలో వివరించారు.

ఆ స్కూల్స్‌ను తిరిగి మేనేజర్లకు ఇప్పించాలని కూడా వారు మంత్రిని అభ్యర్థించారు.

మంత్రి శ్రీ రాజు సావధానంగావిని, పరిస్థితులు తాము అవగాహన చేసుకొన్నవే నని, కొద్దికాలంలో ఈ విషయాలను పరిశీలిస్తామని తె

ధరవరలు

వ్యవసాయ వస్తు ధరలు

విజయవాడ, జనవరి 29—విజయవాడ వ్యవసాయ మార్కెటింగ్ ఆఫీసర్ నేడు అందజేసిన ఉత్పత్తిదారుల నుంచి కొనుగోలుచేయు బోకు ధరలు. ఒక క్వింటాల్ : 100 కిలోగ్రాములు లేక 220½ పౌనులు.

ధాన్యం

వరిబర్లు: విజయవాడ	రు.	44.00
కొత్త		36-00
కాకినాడ		41-44
కొత్తవి		34-21
అక్కుళ్ళు: విజయవాడ పాత		37 00
కొత్తవి		32-50
తాడేపల్లిగూడెం పాతవి		—
కొత్తవి		—
కాకినాడ పా॥		37-50
కొత్తవి		30-98
,, ఆముదాలవలస కొత్తవి		31-33
వన్నకృష్ణకాటుకలు :		
తాడేపల్లగూడెం పాతవి		—
కొత్తవి		—
వన్నాలు : ఆముదాలవలస పాతవి		—
కొత్తవి		—
మొలకొలుకులు : నెల్లూరు		44-12

మిల్లు బియ్యం

నంబర్లు విజయవాడ	రు.	76-00
వన్నాలు ఆముదాలవలస కొత్తవి		—
అక్కుళ్ళు : విజయవాడ పాతవి		58-50
కొత్తవి		49-00
,, తాడేపల్లిగూడెం		—
కొత్తవి		—
,, కాకినాడ పాతవి		54-26
కొత్తవి		48-23
,, ఆముదాలవలస కొత్తవి		50-39
వన్నకృష్ణకాటుకలు :		
,, తాడేపల్లిగూడెం		58-94
నంబర్లు కాకినాడ :		69-66
,, చిత్తూరు		—
మొలకొలుకులు : నెల్లూరు		68-75

వేరుశెనగ

కాయలు విజయవాడ	రు.	62-00
,, నంద్యాల		57-50
,, ఆదోని		—
,, విజయనగరం		53-49
పప్పు విజయవాడ		85-00
,, నంద్యాల		81-25
,, ఆదోని		—
,, విజయనగరం		78-67
మూనె విజయవాడ		161-00
,, నంద్యాల		156-00
,, ఆదోని		—
,, విజయనగరం		159-12

అపరాలు

కందులు : విజయవాడ		41-00
,, గుంటూరు		42-00
,, ఆముదాలవలస		—
మినుములు విజయవాడ		71-00
,, గుంటూరు		65-00
,, ఆముదాలవలస		—
పెసలు విజయవాడ		42 00
,, గుంటూరు పప్పు		44-00
,, ఆముదాలవలస		—
శనగలు: విజయవాడ		49-00

జొన్నలు

అనంతపురం		—
నంద్యాల		—

బెల్లం

మొదటిరకం, అనకాపల్లి	రు.	56—00
మూడవరకం అనకాపల్లి		50—00
మొదటిరకం చిత్తూరు		—
మూడవ రకం ,,		—

జీడిపప్పు

పేటపాలెం :		
అమెరికన్ రకం	రు.	477-27
,, దేశవాళి		418-18
,, బద్దలు		390-10
,, మక్కలు		295-45

మిర్చి

దేశవాళి	గుంటూరులో :	310-00
జి. 2.1 రకం	గుంటూరు	280-00
తర్లజి. రకం	,,	—

నెయ్యి

	పల్నాడు	దేశవాళి
గుంటూరులో	515-00	525-00

కొబ్బరికాయలు

వెయ్యింటికి ధరలు

	కొత్తవి	పాతవి
విజయవాడ :	రు. 165-00	220-00
పాలకొల్లు :	,, 165-00	215-00
రాజమండ్రి :	,, —	—

పసుపు

దుగ్గిరాలలో :	కొమ్ములు	144-45
	కాస్పురు	148-87
కడపలో :	కొమ్ములు	—
	దుంపలు	—

జనపనార

విజయనగరం	మొదటిరకం	61-62
	రెండవరకం	56-27
	మూడవరకం	48-26
ఆముదాలవలసలో	మొదటిరకం	—
	రెండవరకం	—
	మూడవరకం	—

టేకులపల్లిలో శ్రీ జె. వెంగళరావుకు సన్మానం

రక్షణ నిధికి ఆరు వేలు సమర్పణ

కొత్తగూడెం, జనవరి 29— బొత్తం పూడి పంచాయతి సమితిలోని టేకులపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయ భవనానికి ఖమ్మం జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ జలగం వెంగళరావు ఇటీవల శంకుస్థాపన చేశారు.

శంకుస్థాపనకు వినియోగించిన తాపీ వేలం వేయగా 1,116 రూపాయలకు పాడారు.

రాష్ట్ర పంచాయతీ మండలి అధ్యక్షులుగా ఎన్నికయిన సందర్భంలో శ్రీ జలగం వెంగళరావుగారిని సన్మానించారు. ఈ సభకు సూరిమెల్ల పంచాయతీ సమితి చైర్మన్ శ్రీ ఎన్. శంకరరావు అధ్యక్షత వహించారు.

శ్రీ వెంగళరావుగారికి బహూకరించిన నూతన వస్త్రాలను వేలం వేయగా శ్రీ శంకరరావుగారు 2 516 రూపాయలకు పాడారు మరొక పూలమాలను వేలం వేయగా 1.116 రూపాయలకు. పౌంటెన్ పెన్నును 703 రూపాయలకు, ఒక బిస్కెట్ ప్యాకెట్టును 90 రూపాయలకు పాడారు.

జాతీయ రక్షణ నిధికి మొత్తం 6.861 రూపాయలు, ఒక బంగారు ఉంగర, మరొకటి వెండి ఉంగరాలు విరాళంగా ఇచ్చారు

కాకినాడలో బాలల చిత్రలేఖన ప్రదర్శన

శ్రీ పైడా వెంకటనారాయణచే ప్రారంభోత్సవం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కాకినాడ, జనవరి 29 — తూర్పు గోదావరి జిల్లా బాలల చిత్రలేఖన ప్రదర్శన ఇటీవల ఇక్కడ శ్రీ సూర్యా కళామందిరంలో కాకినాడ ఆర్ట్ సొసైటీవారు ఏర్పాటు చేశారు.

శ్రీ పైడా వెంకటనారాయణ ప్రారంభోత్సవం చేశారు. కర్నల్ పి. నారాయణరావు అధ్యక్షత వహించారు.

శ్రీ వి. వి. నరసింహారావు అహూతులకు స్వాగతం చెబుతూ, ఏటా ఈ ప్రదర్శనం ఏర్పాటు చేయడానికి నిశ్చయించినట్టు కాకినాడలో ఆర్ట్‌స్కూలు ప్రారంభించనున్నట్టు చెప్పారు

ఇటువంటి ప్రదర్శనలు భావి భారత పౌరులకు ప్రోత్సాహిస్తాయని ప్రదర్శనకు ప్రారంభోత్సవం చేస్తూ శ్రీ పైడా వెంకటనారాయణ అన్నారు. శ్రీ బద్దు సన్యాసిరావు కూడా ప్రసంగించారు

శ్రీమతి బి కరుణానరసింహారావు బహుమతి ప్రదానం చేశారు ప్రదర్శనకు రెండు వందల చిత్రాలు వచ్చాయి. శ్రీ యన్ అప్పారావు, రేపాక సోదరీమణులు మరి 12 మందికి బహుమతులు లభించాయి

శ్రీ బొగ్గవరపు సత్యానందం వందన సమర్పణ చేశారు.

నర్సాపురంలో కొబ్బరిపీచు పరిశ్రమ

ఫ్యాక్టరీ నిర్మాణానికి చురుకుగా సన్నాహాలు

నర్సాపురం, జనవరి 29—1 5 లక్షల రూపాయల అంచనాతో నిర్మింపనున్న కొబ్బరిపీచు పరిశ్రమ ఫ్యాక్టరీ నిర్మాణానికి సన్నాహాలు చురుకుగా కొనసాగుతున్నవి.

శ్రీ పి. వీరాస్వామి (అసిస్టెంటు డైరెక్టర్ ఆఫ్ యిండస్ట్రీస్ అండ్‌కామర్స్) నిర్మాణస్థలాన్ని పరిశీలించారు. నిర్మాణం ఫిబ్రవరి మొదటివారంలో కొనసాగుతుందని చెప్పారు.

ఈ పరిశ్రమ వల్ల సాలీనా 60 వేలు విలువగల ఉత్పత్తి లభించగలదని కూడా ఆయన చెప్పారు.

బందరు లయన్స్ క్లబ్

బందరు, జనవరి 29—స్థానిక లయన్స్ క్లబ్ సాధారణ సభ్య సమావేశం జిల్లా సాంఘిక సంక్షేమ కార్యాలయ భవనంలో క్లబ్ అధ్యక్షులు శ్రీ ముదుమూరి శేషగిరిరావు అధ్యక్షతను జరిగింది. జిల్లా కలెక్టర్ శ్రీ ఎస్. ఎ. కరీం గౌరవార్థం శ్రీ కోనా రాయణస్వామినాయుడు విందు చేశారు. శ్రీ ముదుమూరి శేషగిరిరావు శ్రీ కరీం పాలనా సామర్థ్యాన్ని సంఘసేవా తత్పరతను, ప్రశంసిస్తూ ప్రసంగించారు

బందరు రోటరీ ఫెలోషిప్‌ద్వారా అమెరికాలో సాంఘిక సేవలో డిగ్రీలు పొంది ప్రస్తుతం అమెరికాలోనే స్థిరపడిన శ్రీమతి బులను సర్వలక్ష్మి అమెరికాలోని నిత్య నూతన సంఘ జీవనాన్ని, సాంఘిక సేవా సంస్థలు అమలుబరుస్తున్న వివిధ కార్యక్రమాలను వివరిస్తూ ప్రసంగించారు.

లయన్స్ క్లబ్ సంయుక్త కార్యదర్శి డాక్టర్ ఎన్. ప్రకాశరావు వందన సమర్పణ చేశారు.

అస్సాం ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గం ఫిబ్రవరి మూడవ తేదీన శ్రీమాన్ ప్రఫుల్ల గోస్వామి అధ్యక్షతను గౌహతిలో సమావేశ మౌతుంది.



శ్రీ కోగంటి శివయ్య మునిసిపల్ మిడిల్ స్కూల్ నూతన భవనానికి మంత్రి శ్రీ ఆలపాటి జనవరి 23 వ తేదీన ప్రారంభోత్సవం జరిపారు. మంత్రి ప్రక్కనున్నవారు శ్రీ కోగంటి శివయ్య

ఉద్యోగులు - ఉద్యోగాలు

హైదరాబాద్. జనవరి 29— శ్రీ జి వెంకటరెడ్డి తిరిగి ఉత్తర్వులు అందేవరకు అనంతపురం జిల్లా సెషన్స్ జడ్జి కోర్టులో పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా వ్యవహరిస్తారు.

శ్రీ కె. సురేంద్రనాథ్ బెనర్జీని గుంటూరు జిల్లాలో సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్‌గా నియమించారు.

శ్రీ కె. లక్ష్మన్న తిరిగి ఉత్తర్వులు అందేవరకు ఏలూరులో అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా వ్యవహరిస్తారు.

శ్రీ ఎం, సూర్యనారాయణను విశాఖపట్నం జిల్లాలో సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్‌గా నియమించారు

శ్రీ ఎం. వేణుగోపాలరావు సెలవునుంచి తిరిగి వచ్చాక విజయవాడలో రైల్వే పోలీస్ డిప్యూటీ సూపరింటెండెంట్‌గా వ్యవహరిస్తారు

శ్రీ కె. వి రెడ్డి నాయుడును జిల్లా వ్యవసాయాధికారిగా ఏలూరు బదిలీ చేశారు.

శ్రీ నక్షిరుద్దీన్‌ను జిల్లా అడవుల వ్యవసాయాధికారి (తుంగభద్ర ప్రాజక్టు) గా కర్నూలు బదిలీ చేశారు.

శ్రీ యన్ అంకయ్యను జిల్లా అడవుల వ్యవసాయాధికారిగా విజయవాడ బదిలీ చేశారు.

శ్రీ వి. యల్ యన్ శాస్త్రి జిల్లా అడవుల వ్యవసాయాధికారి(కాకినాడ) బాధ్యతలు కూడా నిర్వహిస్తారు

శ్రీ వి. లక్ష్మణబాబును సీడ్ డెవలెప్‌మెంటు ఆఫీసర్‌గా హైదరాబాద్ బదిలీ చేశారు

డాక్టర్ టి చల్లప్పను సెలవు నుంచి వచ్చాక హార్టికల్చరిస్ట్‌గా తిరిగి అనంతరాజపేటలో నియమించారు.

శ్రీ టి రామమోహనరావును 1957 జూన్ 23వ తేదీనుంచి, శ్రీ బి ఉత్తరయ్య నాయుడును 1957 ఆగస్టు మూడవ తేదీ నుంచి, శ్రీ జి. హెర్బర్ట్‌ను 1958 సెప్టెంబర్ 6వ తేదీనుంచి, శ్రీ యన్. జి వెంకట్రామయ్యను 1958 ఆగస్టు 6వ తేదీనుంచి, శ్రీ అబ్దుల్ కరీం ఖాన్‌ను 1958 ఆగస్టు 6వ తేదీనుంచి, శ్రీ అబ్దుల్ హఫీజ్‌ను 1959 జనవరి 4వ తేదీనుంచి, శ్రీ పఠాన్ షా అలం ఖాన్‌ను 1959 నవంబర్ 11వ తేదీనుంచి, శ్రీ సయ్యద్ ఖాజాను 1959 డిసెంబర్ 11 వ తేదీనుంచి, శ్రీ ఓ. హనుమంతరావును 1960 అక్టోబర్ ఒకటవ తేదీ నుంచి, శ్రీ యన్. వెంకట్రామయ్యను 1960 అక్టోబర్ ఒకటవ తేదీనుంచి, శ్రీ బి విజయరాజును 1960 అక్టోబర్ ఒకటవ తేదీ నుంచి, శ్రీ లత్‌పుల్లాను 1960 అక్టోబర్ 12వ తేదీనుంచి ప్రొబేషన్ జిల్లా వైద్య శాఖాధికారులుగా నియమించబడ్డారు.

శ్రీ ఎన్. నాగారావారావుకు 14 రోజులు సెలవు మంజూరు చేశారు. సెలవు నుంచి వచ్చాక, తిరిగి కాకినాడ ఫిషరీస్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ప్రిన్సిపాల్‌గా నియమించబడ్డారు.

శ్రీ ఎస్. మల్లయ్యను తాత్కాలికంగా అసిస్టెంట్ ఇంజనీర్‌గా నియమించారు.

శ్రీ కె పి. నాయుడుకు ఒక నెల సెలవు మంజూరు చేశారు.

శ్రీ బి వి. సుబ్బయ్యను సెలవునుంచి వచ్చాక తిరిగి వ్యవసాయ శాఖలో అసిస్టెంట్ సెక్రటరీగా నియమించారు

శ్రీ వి. వి. మాణిక్యాలరావును హెచ్. హెచ్, ఆఫ్ యు. ఎ. శాఖలో అసిస్టెంటు సెక్రటరీగా నియమించారు

శ్రీ కె. సుబ్బారెడ్డిని వ్రణాళిక, స్థానిక స్వపరిపాలన శాఖలో అసిస్టెంటు సెక్రటరీగా నియమించారు.

శ్రీ వై. యం. సర్దార్ ఖాన్‌కు జనవరి 31 వ తేదీవరకు సెలవు మంజూరుచేశారు

శ్రీ యం. దేవిదాసు నెల్లూరు జిల్లాలో సెకండ్ క్లాస్ మేజిస్ట్రేటుగా నియమించారు.

శ్రీ బి. వి. కలవతిని గుంటూరు అసిస్టెంటు సెషన్స్ జడ్జి కోర్టులో అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటరుగా మూడేళ్ళపాటు నియమించారు.

శ్రీ అబ్దుల్ సలాం ఖాన్‌కు 30 రోజుల సెలవు మంజూరు చేశారు.

శ్రీ యల్. హెచ్. భాటియా సంతృప్తికరంగా ప్రొబేషన్ పూర్తిచేసినట్టు ప్రకటించారు.

శ్రీ ఎ. రామకృష్ణన్‌కు సెలవు విరాకరించి లక్ష్మెట్టిపేటలో డిప్యూటీ రిజిస్ట్రారుగా బదిలీ చేశారు,

డాక్టర్ బి. రామచంద్రన్ ఫిబ్రవరి ఎదవ తేదీ వరకు ప్రజారోగ్యశాఖ డైరెక్టర్ బాధ్యతలు కూడా నిర్వహిస్తారు.

శ్రీ సయ్యద్ హుస్సేన్‌కు 45 రోజులు సెలవు మంజూరు చేశారు.

ప్రభుత్వ శిల్పి శ్రీ మహమ్మద్ హోషామ్‌రజా ఫిబ్రవరి ఎనిమిదవ తేదీన పదవీ విరమణ చేస్తారు

శ్రీ ఆర్ ఎల్. కిషన్‌ను డివిజనల్ ఇంజనీర్‌గా తగ్గించారు

శ్రీ మహమ్మద్ మొహిద్దీన్ ఖాన్‌కు ఫిబ్రవరి 17వ తేదీ వరకు సెలవు మంజూరు చేశారు.

శ్రీ కె శంకరనారాయణరెడ్డి మహబూబ్‌నగర్ ఫ్యాక్టరీస్ ఇన్స్పెక్టర్ బాధ్యతలుకూడా నిర్వహిస్తారు.

శ్రీ సి రామచంద్రారెడ్డి బొంబాయిలో శిక్షణపొంది వచ్చాక మహబూబ్‌నగర్ ఫ్యాక్టరీస్ ఇన్స్పెక్టర్‌గా హైదరాబాద్‌లో తిరిగి నియమించబడ్డారు

శ్రీ యన్ లక్ష్మీప్రసాద్ సెలవును భాయవరచారు

శ్రీ యల్. వ్యాసారావు సెలవునుంచి వచ్చాక, తిరిగి ఏలూరులో అసిస్టెంటు ఫిషరీస్ డైరెక్టర్‌గా నియమింపబడ్డారు.

శ్రీ ఇ. యస్. రెడ్డిని హైదరాబాద్ గవర్నమెంటు పాలిటెక్నిక్‌లో సివిల్ ఇంజనీరింగ్ సెక్షన్ ప్రధానాధ్యాపకుడుగా బదిలీ చేశారు.

శ్రీ ఆర్. విశ్వనాథన్‌ను మహబూబ్‌నగర్‌లోని ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో సివిల్ ఇంజనీరింగ్ సెక్షన్ ప్రధానాధ్యాపకుడుగా బదిలీ చేశారు.

శ్రీ ఎం. రామారావును కరీంనగర్ కాటేజ్ బ్రీడింగ్ फార్మలో సూపరింటెండెంటుగా తాత్కాలికంగా నియమించారు.

శ్రీ కె. సత్యనారాయణను సివిల్ సప్లయిస్ డిప్యూటి డైరెక్టర్‌గా విజయవాడ బదిలీ చేశారు.

శ్రీ కె నారాయణప్పను గ్రెయిన్ పర్చేజింగ్ ఆఫీసర్‌గా తెనాలి బదిలీ చేశారు

శ్రీ జి వెంకటేశ్వరరావును గ్రెయిన్ పర్చేజింగ్ ఆఫీసర్‌గా తాడేపల్లిగూడెం బదిలీ చేశారు.

శ్రీ ఎం. లింగేశ్వరరావును గ్రెయిన్ పర్చేజింగ్ ఆఫీసరుగా విజయవాడకు బదిలీ చేశారు.

శ్రీ జి. సి, సుబ్బారాయుడును గ్రెయిన్ పర్చేజింగ్ ఆఫీసర్‌గా కాకినాడ బదిలీ చేశారు.

శ్రీ డి. రమానాథరెడ్డికి 42 రోజులు సెలవు మంజూరు చేశారు.

డాక్టర్ యన్. యన్. రావు, ఆనంతరాజుపేట ఫ్రూటురిసెర్చి స్టేషన్‌లో బయోకెమిస్ట్ బాధ్యతలు కూడా నిర్వహిస్తారు.

శ్రీ వయ్యద్ గౌస్‌ను గుంటూరు కాయింట్ కలెక్టర్‌గా నియమించారు.

శ్రీ యస్. నారాయణను వ్యవసాయ శాఖలో అసిస్టెంటు సెక్రటరీగా నియమించారు.

శ్రీ మహమ్మద్ అబ్దుల్ వహాబ్‌ను నల్గొండ జిల్లాలో ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేటుగా నియమించారు.

శ్రీ ఆర్. ప్రభాకరరావుకు 12 రోజులు సెలవు మంజూరుచేశారు. ఆయనను సెలవు నుంచి వచ్చాక తిరిగి నెల్లూరులో అసిస్టెంటు పోలీస్ సూపరింటెండెంట్‌గా నియమించారు

శ్రీ సి. యం. రాధాకృష్ణన్ నాయర్‌కు 18 రోజులు సెలవు మంజూరుచేశారు.

శ్రీయుతులు మహమ్మద్ హుస్సేన్, కె. సుబ్బయ్య, పి. చిన్నయ్యలను ఆంధ్రప్రదేశ్ స్పెషల్ పోలీస్ సర్వీసులో తాత్కాలికంగా అసిస్టెంట్ కమాండెంట్లుగా నియమించారు.

శ్రీ ఆర్. బి. యస్. సోమయాజులను తాత్కాలికంగా అసిస్టెంటు అగ్రికల్చరల్ ఇంజనీరుగా రాజేంద్రనగర్ బదిలీచేశారు.

శ్రీ పి. రాధాకృష్ణమూర్తిని తాత్కాలిక అసిస్టెంటు అగ్రికల్చరల్ ఇంజనీరుగా నెల్లూరు బదిలీ చేశారు.

శ్రీ పి. వి. నారాయణరావును బాపట్ల వ్యవసాయ కళాశాలలో మెకానికల్ ఇంజనీరింగ్ లెక్చరర్‌గా బాపట్ల బదిలీ చేశారు,

ఈ క్రింది వారిని తాత్కాలికంగా సహకార సంఘాల ఆడిట్ రిజిస్ట్రారులుగా నియమించారు.

శ్రీయుతులు ఎం. యస్. హనుమంతరావు, కె మహమ్మద్ హుస్సేన్, యన్. శ్రీనివాస రెడ్డి, మహమ్మద్ వజీరుద్దీన్, గులాం అలీ అస్గర్, డి. సత్యనారాయణ,

శ్రీ యం. ఆదినారాయణను పరిశ్రమలు వాణిజ్య శాఖలో అసిస్టెంట్ డైరెక్టర్‌గా నియమించారు.

శ్రీ వై. యం. సర్దార్ ఖాన్ సెలవు నుంచి వచ్చాక రెవిన్యూ బోర్డులో అడిషనల్ కాయింట్ సెక్రటరీగా నియమింపబడ్డారు.

శ్రీ సి. జనార్దన్‌కు 20 రోజుల సెలవు మంజూరు చేశారు.

కృష్ణా జిల్లాలో మంచినీటి సరఫరా

535 వేలతో పథకం అమలుకు పరిషత్తు స్థాయీ సంఘాల ఆమోదం

("ఆంధ్రజ్యోతి" విలేకరి) బందరు. జనవరి 29—

కృష్ణా జిల్లాలో 535 వేల రూపాయలతో మంచినీటి సరఫరా పథకాన్ని అమలుజరపడానికి పరిషత్తు 4.5 స్థాయీ సంఘాలు సంయుక్తంగా చర్చించి ఆమోదించాయి.

జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలలో మంచినీటి సౌకర్యాల అభివృద్ధి నిమిత్తం జిల్లా పరిషత్తు 4, 5 స్థాయీ సంఘాలు సంయుక్తంగా సమావేశమై చర్చలు జరిపాయి. ఈ సమావేశానికి కృష్ణా జిల్లా కలెక్టర్ శ్రీ ఎస్ ఎ. కరీం అధ్యక్షత వహించారు.

ఈ పథకం అమలుజరిగినప్పుడు జిల్లాలో మంచినీటి బావుల, చెరువుల సంఖ్య అధికం కాగలదు.

జిల్లా సూపరింటెండెంట్ యింజనీరు, ఎగ్జిక్యూటివ్ యింజనీరు, బ్లాకు సమితులు పంపే మూడులిస్టులుగాక, పరిషత్తు సభ్యులు స్వయంగా దాఖలుచేసిన లిస్టులను కూడా దృష్టిలో వుంచుకొని ఎగ్జిక్యూటివ్ యింజనీరు ఏ ప్రాంతానికి ఎన్ని బావులు, చెరువులు కావలసినది వివరించే నాలుగు రకములైన లిస్టులను రూపొందించడానికి అధికారమిచ్చారు.

ఈ లిస్టులో ప్రథమంగా గుర్తించబడిన ప్రదేశాల వారికి దామాషా ప్రకారం జిల్లా కలెక్టర్ డబ్బు సంపిణీ చేయడానికి అధికారమిచ్చారు.

ప్రస్తుతం జిల్లా పరిషత్తు ఈ పథకం అమలుకు 135 వేలు ఖర్చు పెడుతుంది. తతిమ్మా నాలుగు లక్షల రూపాయలు ప్రభుత్వాన్ని కోరింది.

సాంఘిక సంక్షేమ నిధులు 72 వేలు. నాన్ సమితులకు పంచిన ఆ ధనం కూడా పై కార్యక్రమాలకే వినియోగిస్తారు.

లంచం పడుతున్న మునిసిపల్ ఉద్యోగి అరెస్టు

హైదరాబాద్‌లో అవినీతి నిరోధక శాఖవారిచే

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్. జనవరి 29—హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ మాంసం తనిఖీ అధికారి శ్రీ రాజమల్లయ్య 22 వ తేదీన ఒక కసాయి దుకాణదారుని వద్దనుంచి నూరు రూపాయలు లంచం తీసుకొంటుండగా అవినీతి నిరోధక శాఖాధికారులు పట్టుకొన్నారు. అతనిని తరువాత బెయిలు మీద విడుదల చేశారు. దర్యాప్తు జరుగుచున్నది.

మల్లెపాడు గ్రామ స్తూపం

చారిత్రక పరిశోధన దృష్ట్యా రక్షిత ప్రాంతంగా ప్రకటన

హైదరాబాద్, జనవరి 29— తెనాలి తాలుకా మల్లెపాడు గ్రామంలో స్థూపాన్ని చారిత్రక పరిశోధన, పురాతత్వ విషయాల దృష్ట్యా రక్షితప్రాంతంగా ప్రభుత్వం ప్రకటించింది. ఇక్కడ ఒక చారిత్రక స్తూపం వున్నది.

ఈ స్థూపం 12 అడుగులఎత్తు వున్నది. దీన్ని గ్రామస్థులు త్రవ్వుతున్నట్టు తెలుస్తున్నది. ఈ స్థూపం అనేక చారిత్రక విషయాలను వెలికి తీసుకురావడానికి తోడ్పడగలదని భావిస్తున్నారు. ప్రభుత్వనిర్ణయానికి ఎవరైనా అభ్యంతరాలు తెలియపర్చ దలచినట్టయితే ఈ నెల 17 వ తేదీ నుంచి రెండు మాసాలలోగా అభ్యంతరాలను తెలియచేయాలి.

అత్తిలిలో ముఖ్యమంత్రికి సన్మానం

అత్తిలి, జనవరి 29—అత్తిలి గ్రామంలో 23 వ తేదీన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, మద్యపాన నిషేధ శాఖా మంత్రి శ్రీ యం. ఆర్. అప్పారావు గార్లకు అన్నెం శేషారావు (యం యల్.సి.) డాక్టర్ సత్తిరాజు నరసింహారావు స్వాగతం చెప్పారు.

డాక్టర్ నరసింహారావు స్వాగత పత్రం సమర్పించారు మంత్రి శ్రీ అప్పారావు సభకు అధ్యక్షత వహించారు.

తర్వాత శ్రీ అన్నెం శేషారావు మంత్రులకు భోజన సదుపాయములు ఏర్పాటు చేశారు. డాక్టర్ నరసింహారావు వందన సమర్పణ చేశారు.

బందరు క్రికెట్ పోటీ

బందరు, జనవరి 29—రిపబ్లిక్ దినోత్సవం నాడు బందరు పోలీసు గ్రౌండ్స్‌లో లైఫ్ ఇన్స్యూరెన్సు కార్పొరేషన్ క్రికెట్టు జట్టు వారికి విజయవాడ ఆంధ్ర లయోలా కాలేజీ క్రికెట్టు జట్టుకు జరిగిన ఫెడ్డివల్ మ్యాచ్‌లో ఆంధ్ర లయోలా క్రికెట్టు జట్టు 44 పరుగుల తేడాతో లైఫ్ ఇన్సూరెన్సు కార్పొరేషన్ క్రికెట్టు జట్టును ఓడించింది.

ఆంధ్ర లయోలా కాలేజి 68 పరుగులు (ఎ. అరణకుమార్ 22, మురళి 30 పరుగులకు 7 వికెట్లు నష్టపరచారు) లైఫ్ ఇన్స్యూరెన్సు కార్పొరేషన్ క్రికెట్టు జట్టు 24 పరుగులు వై. వి. రమణమోహన్ 10 పరుగులకు 5 వికెట్లు, రామకృష్ణ 7 పరుగులకు 3 వికెట్లు-నష్టపరచినారు.)

వెనుకబడిన జాతుల విద్యార్థులకు సహాయం

నల్గొండ జిల్లా పరిషత్తు కమిటీ నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 29— నల్గొండ జిల్లా పరిషత్ సాంఘిక సంక్షేమ స్థాయీ సంఘ సమావేశం ఇటీవల జరిగింది. జిల్లా కలెక్టర్ శ్రీ అల్లాయార్‌ఖాన్ అధ్యక్షత వహించారు

దేవరకొండలో షెడ్యూలు కులాల విద్యార్థులకు వసతి గృహం ప్రారంభించడానికి ప్రభుత్వం 4 600 రూపాయలు మంజూరు చేసిందని కలెక్టర్ సభ్యులకు తెలియజేశారు. అందులో 25 మంది విద్యార్థులను చేర్చుకొంటారు.

హరిజనులకు మంచినీటి బావులను నిర్మించే విషయం స్థాయీ సంఘం చర్చించి అందుకు 16 వేల రూపాయలు మంజూరు చేయాలని నిర్ణయించారు. 23 బావులు మరమ్మత్తు చేయడానికి 47 వందల రూపాయలు ఖర్చు పెట్టడానికి నిర్ణయించారు ప్రస్తుత సంవత్సరానికి వెనుకబడిన, షెడ్యూలు కులాల విద్యార్థుల ఉపకార వేతనాలకు 31 వేల రూపాయలు మంజూరుచేసినట్టు శ్రీ అల్లాయార్‌ఖాన్ చెప్పారు.

ఉపకార వేతనాలు ఇవ్వడానికి విద్యార్థులను ఎన్నిక చేసేందుకు ఒక ఉపసంఘాన్ని ఏర్పాటు చేశారు.

భువనగిరి పారిశ్రామిక సహకార సంఘానికి చెందిన కర్మకారులకు అయిదు వందల రూపాయలు మంజూరు చేశారు.

ఆంధ్ర యూనివర్శిటీ సెనేట్ సమావేశం

వాల్తేరు, జనవరి 29—ఆంధ్ర యూనివర్శిటీ సెనేట్ వార్షిక సమావేశం మార్చి రెండవ తేదీ శనివారం మధ్యాహ్నం రెండు గంటల 30 నిమిషముల నుంచి యూనివర్శిటీ ఆవరణలోని సెనేట్ హాలులో జరుగుతుంది. ఆ సమావేశంలో తీర్మానాలు ప్రతిపాదించ దలచినవారు, తమ తీర్మాన ప్రతిని ఫిబ్రవరి ఆరవ తేదీ సాయంత్రం నాలుగు గంటలలోగా రిజిస్ట్రారుకు పంపాలి.

ఈ సమావేశంలో ప్రశ్నలు అడగదలచిన వారు తమ ప్రశ్నల ప్రతిని ఫిబ్రవరి 12 వ తేదీలోగా రిజిస్ట్రారుకు పంపాలి.

ఆకాశవాణి

గురువారం, జనవరి 31

(శక 1884 మాఘ 11)

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం. ప్రబోధగేయము, 6-35 ప్రసార విశేషాలు, 6-40 ప్రత్యేక వార్తా ప్రసారం, 6-45 భక్తి రంజని : పాతస్మరణ ఎన్. పి. వి. జగన్నాధాచారి, వోలేటి వెంకటేశ్వర్లు, 7-00 తెలుగులో వార్తలు, 7-15 నేటి విశేషం, 7-20 సంగీత శిక్షణ, 7-30 ఎస్. నరసింహులు, 8-00 ఆంగ్లమున వార్తలు, 8-30 ఇంజక్కుడి పిచ్చైకణ్ణు పిళ్లై, బృందం : నాదస్వరం. మ॥ 11-30 రాష్ట్రగానము : చేళభక్తి గేయాలు, 11-40 మాధ్యమిక పాఠశాలలకు 12-10 గానసుధ, 12-30 కార్మికుల కార్యక్రమం (హైదరాబాద్ నుంచి రిలే), 1-00 ఇంజిక్కుడి పిచ్చై కణ్ణుపిళ్లై బృందం : నాదస్వరం, 1-30 మణిమాల : వివిధ ప్రాంతముల సంగీతము, 1-50 తెలుగులో వార్తలు. సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 గ్రామస్థుల కార్యక్రమం, 7-00 తెలుగులో వార్తలు, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7 30 ప్రసంగం (హైదరాబాద్ నుంచి రిలే), 7-45 రాగం, తానం, పల్లవి, (మద్రాసు నుంచి రిలే) 8-30 రేడియోన్యూస్ రిలే, 8-40 లలిత సంగీతం, 8-55 నేటి విశేషాలు, 9-00 ఆంగ్లమున వార్తలు, 9-30 అఖిల భారత రూపక కార్యక్రమం, జాతీయ క్రమ శిక్షణ విధానం, (మద్రాస్ నుంచి రిలే) 10 00 సంగీత రూపకముల నుండి పాటలు, మార్కండేయ చరిత్రం, 10-30 ప్రత్యేక వార్తా ప్రసారం, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్ 6-35 కార్యక్రమ వివరణ, 6-40 ప్రత్యేక వార్తా ప్రసారం, 6-45 భక్తిరంజని, (విజయవాడ నుంచి రిలే) 7-00 తెలుగులో వార్తలు, 7-15 నేటి విశేషం, 7-20 సంగీత శిక్షణ 7-30 సుగమ సంగీత్ : 7-45 భక్తిసంగీత్ ; సంధ్యా మల్లోత్రా : ఇరుదేరాయ్ చౌదరి, మాణిక్ వర్మ. కాంతా సక్సేనా 8-00 ఆంగ్లమున వార్తలు. మ॥ 11-40 మాధ్యమిక పాఠశాలలకు, (విజయవాడ నుంచి రిలే) 12-30 కామ్మికుల కార్యక్రమం. 1-30 లలిత సంగీత్ 1-50 తెలుగులో వార్తలు, 2-00 హైదరాబాద్ ఎ వలె, సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు 7-00 తెలుగులో వార్తలు,

కొలంబో సూచనలకు ఇండియా ఆమోదం

శాంతిని కాపాడాలన్న దృష్టితోనే జరిగిందని కేంద్ర హోం మంత్రి వివరణ

భోపాల్, జనవరి 29—

ఇండియా ఆర్థికాభివృద్ధికి అవరోధం కలిగించాలన్న భావంతోనే గాక ప్రజాస్వామిక విధానాలవల్ల ఆఫ్రో, ఆసియన్ దేశాలలో భారతావనికి లభిస్తున్న పలుకుబడిని సన్నగిల్ల జేయాలన్న అభిప్రాయంతో కూడా చైనా మనపై దాడి జరిపినదని కేంద్ర హోంమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నిన్న ఇక్కడ వివరించారు

భోపాల్ పురపాలక సంఘం వారు తనకు సమర్పించిన పౌర సన్మాన పత్రానికి హోం మంత్రి సమాధానమిస్తూ ఇండియా ఎప్పుడు శాంతికోసమే కృషి జరుపుతున్నదని, ఈ కృషిని ఇక ముందు కూడా కొనసాగించ గలదని అన్నారు.

అయితే మనపై తప్పని సరిగా యుద్ధం విరుచుకుపడితే మాత్రం దానిని మనం ఎదుర్కొన గలమని ఆయన తెలిపారు.

చైనా దురాక్రమణ కేవలం సరిహద్దుకు సంబంధించిన ప్రశ్న కాదని, అది రెండు విభిన్న సిద్ధాంతాల పైన, విభిన్న జీవిత పద్ధతుల పైన ఆధారపడి వున్నదని చెప్పారు.

ఇండియా శాంతియుతంగా అభివృద్ధి కార్యక్రమాలను అమలు జరుపుతూ తన సంపదను పెంపొందించుకుంటున్నదని, చైనా అలా కాకుండా సామ్రాజ్య విస్తరణ కాంక్షతోను, హింసాయుత విధానాలతోను వ్యవహరిస్తున్నదని అన్నారు.

శాంతిని కాపాడాలన్న లక్ష్యంతోనే ఇండియా కొలంబో ప్రతిపాదనలను అంగీకరించి, వాటి ప్రాతిపదికపై చైనాతో చర్చలకు సిద్ధమైనదని శ్రీ శాస్త్రి వివరం చేశారు

సైనికుల నిమిత్తం భోపాల్ పౌరులు హోం మంత్రికి 12 ట్రాన్సిస్టర్ రేడియోలు సమర్పించారు.

హోం మంత్రికి వేసిన పూలమాలను వేలం వేయగా 6001 రూపాయలు వచ్చినవి

వడివేల రూపాయలకుపైగా నగదు విరాళాలు కూడా లభించాయి

చైనా యుద్ధవిరమణకు కారణం

భోపాల్‌లో నిన్న జరిగిన ఉపాధ్యాయులు, విద్యార్థుల సభలో కేంద్ర హోం మంత్రి ప్రసంగిస్తూ చైనావారు మనకు యుద్ధం చేయడంకోసం యుద్ధాన్ని విరమించలేదని. తమ తప్పును కాము గుర్తించి స్వచ్ఛందంగానే ఇది జరిగినదని అన్నారు

వారు అంతనా పేషుతున్నట్టు ఫలితాలు వారికి అనుకూలంగా కనిపించ లేదని, ఇంతేగాక భారత ప్రజలంతా సమైక్యంతో నిలబడ గలరని కూడ వారు ఆశించలేదని ఆయన తెలిపారు.

చైనావారు దురాక్రమణ జరిపిన భూభాగమంతటను తిరిగి మనం పొందేవరకు ఈ పోరాటం ఆగబోదని శ్రీ శాస్త్రి స్పష్టం చేస్తూ ప్రజలు తమ కర్తవ్యాన్ని బాధ్యతాయుతగా నిర్వర్తించాలని అన్ని రంగాలలో ఉత్పత్తిని అధికం చేయాలని కోరారు

భారతదేశం యావత్తు సమైక్యంగావుంటే దానికి వ్యతిరేకంగా చైనా దురాక్రమణకు వ్యక్తి జరగడమేగాక, అన్ని రంగాలలోమహాచైనావారిని మనం ఎదుర్కొనగలమన్న గుణపాఠాన్ని నేర్పగలమని ఆయన అన్నారు

ఇండియాకు దురాక్రమణ వాంఛ లేదని, అయితే దురాక్రమణకు మనం తలవంచబోమని ఆయన చెబుతూ ఈ సవాల్‌ను ఎదుర్కొనడానికి ప్రజలు సంసిద్ధంగా వుండాలని ఉద్బోధించారు.

సెప్టెంబరు ఎనిమిదవ తేదీ నాటి పరిస్థితి పునరుద్ధరింపబడాలన్న ఇండియా వాదానికి కొలంబో ప్రతిపాదనలు అనుగుణంగా వున్నవని అవసరమైన వివరాలను పొందిన తర్వాత ఆ ప్రతిపాదనలను మాత్రప్రాయంగా మనం అంగీకరించామని శ్రీ శాస్త్రి చెప్పారు

ఇక ఈ ప్రతిపాదనల విషయంలో ముందు తర్వాలన్నీ చైనా వైఖరిపై ఆధారపడి వున్న వన్నారు

కొలంబో ప్రతిపాదనలు

ఇండియా విధానానికి విరుద్ధమని ప్రతిపక్ష నాయకుల ప్రకటన

కలకత్తా, జనవరి 29—సరిహద్దు వివాదంగురించి కొలంబోరాష్ట్రాల ప్రతిపాదనలు, ఇండియా విధానానికి విరుద్ధంగా ఉన్నాయని, వాటిని ఆమోదిందడ మంటే దేశప్రతిష్టను పదలు కొన్నట్లేనని ఇక్కడ విన్న వివిధ ప్రతిపక్షాల నాయకులు ఒక ప్రకటన చేశారు.

ఆ ప్రకటనపై సంతకాలు చేసిన వారిలో శ్రీయుతులు బాలరాజ్ మధోక్ (జనసంఘ్) సత్యనారాయణ బెనర్జీ (హిందూమహాసభ) నిజన్నాద్ బెనర్జీ (ప్రజాసోషలిస్టు) సౌమ్యేంద్రనాథ్ టాగోర్ (రివల్యూషనరీ కమ్యూనిస్టు) యస్. సి. బనర్జీ (ప్రముఖ న్యాయవాది) ఉన్నారు

ఆమోదించరాదని హిందూ మహాసభ విజ్ఞప్తి

న్యూఢిల్లీ జనవరి 29—కొలంబో ప్రతిపాదనలను ఆమోదించ విషయమై భారత ప్రభుత్వం తమ విధానాన్ని పునరాలోచించాలని, అఖిలభారత హిందు మహాసభ కార్యవర్గం నిన్న ఇక్కడ సమావేశమయి విజ్ఞప్తి చేసింది.

చైనా దురాక్రమణ పూర్తిగా వైదొలగ వలసవరకు కొలంబో ప్రతిపాదనలను అంగీకరించ రాదని తెలియవచ్చాయిని హిందూ మహాసభ కార్యవర్గం తీర్మానించారు

ప్రిన్స్ నరోదమ్ సిహనౌక్ దంపతులు ఢిల్లీ వచ్చినప్పుడు విమానాశ్రయంలో వారికి స్వాగత మివ్వబడినప్పటి ఫొటో

ఢిల్లీలో మృతవీరుల దినోత్సవం

న్యూఢిల్లీ, జనవరి, 29—ఢిల్లీలో రేపు మృతవీరుల దినోత్సవంగా జరుపుతారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో అసువుల బాసిన అమర వీరులకు రేపు శ్రద్ధాంజలి ఘటిస్తారు.

రాజఘాట్‌లో జరిగే విరాడంబర ఉత్సవంలో ప్రెసిడెంట్ డాక్టర్ యస్. రాధాకృష్ణన్ గాంధీజీ సమాధిపై పుష్పగుచ్ఛం ఉంచుతారు.

ఉదయం పదిగంటలకు రెండు నిమిషాల మౌనం పాటిస్తారు.

కౌలాలంపూర్‌లో మహమ్మదీయ మహాసభ

న్యూఢిల్లీ, జనవరి 29— వచ్చే నెలలో కౌలాలంపూర్‌లో జరుగు కొరాన్ మహాసభలో ఇండియా తరపున పాల్గొనడానికి శ్రీ క్వారీ అబ్దుల్ సలీమ్, శ్రీ క్వారీజియా అహమ్మద్‌ను ప్రతినిధులుగా ఎన్నిక చేశారు

కొరాన్ సదనంలో జరిగిన పోటీలో వారిని ఎన్నిక చేశారు.

రాష్ట్రాలలో మంత్రివర్గ సభ్యుల తగ్గింపు

నిర్ణయం తీసికొనవలసిన బాధ్యత ముఖ్యమంత్రులదేనని సంజీవయ్య వివరణ

లక్నో, జనవరి 29—

రాష్ట్రాలలో మంత్రివర్గ సభ్యుల సంఖ్యను నిర్ణయించుకుని, అవసరమైతే వాటిని తగ్గించే చర్యలు తీసికొనడం ఆయా ముఖ్యమంత్రులకు సంబంధించిన విషయమేనని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ దామోదరం సంజీవయ్య నేడు స్పష్టం చేశారు.

ఇక్కడ జరిగిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో ఉత్తరప్రదేశ్ మంత్రివర్గాన్ని గురించి వచ్చిన ప్రశ్నలకు శ్రీ సంజీవయ్య సమాధానమిస్తూ మంత్రివర్గసభ్యుల సంఖ్యను తగ్గించే విషయంలో ఒక నిర్ణయానికి వచ్చి ఆ నిర్ణయాన్ని పార్లమెంటరీ బోర్డుకు సమర్పించ వలసిన బాధ్యత ముఖ్య మంత్రులదే నన్నారు.

ఈ విషయంలో కాంగ్రెస్ అధిష్ఠానవర్గం దేశమంతకు వర్తించేవిధానమేది రూపొందించ లేదని ఆయన చెబుతూ ఏ దైనా అత్యావశ్యకత పరిస్థితి వుంటేనే గాని అధిష్ఠాన వర్గం యిలాంటి విషయాలలో జోక్యం చేసుకోన బోదన్నారు

మంత్రులు మంత్రివర్గం సభ్యుల తగ్గింపును గురించి ఆయన ప్రస్తావిస్తూ ఇందుకు సంబంధించి ముఖ్యమంత్రి పేర్కొన్న కారణాలు సమంజసంగా వున్నందున దానిని ఆమోదించ మన్నారు

ముఖ్యమంత్రులు అలాంటి ప్రతిపాదన లేవైనా అందజేస్తేతప్ప, కాంగ్రెస్ అధిష్ఠాన వర్గం ఈ విషయమై చెప్పదగినది ఏదీ లేదని శ్రీ సంజీవయ్య అన్నారు

మంత్రివర్గ నిర్మాణంలో ఆయా రాష్ట్రాల నెదుర్కొన్న సమస్యలు, జనాభా, విస్తీర్ణం వంటి పెక్కు అంశాలను దృష్టిలో పెట్టుకొనవలసి వున్నదని,అందువల్ల ఏదైనా ఒక రాష్ట్రంలో మంత్రివర్గం పెద్దదిగా కనిపించ వచ్చునని, కాని తమకది సమర్థమైనదన్న భావంమాత్రం ఏర్పడాలని ఆయన వివరించారు

తన మంత్రివర్గం పెద్దదిగా వుండాలని ఏ ముఖ్యమంత్రి అయినా భావిస్తే అది అలాగే వుండాలని ఆయన అన్నారు.

తమ తమ రాష్ట్రాలలో వివిధ పరిస్థితులను ముఖ్య మంత్రులు పరిశీలించ గలరని తాను ఆశిస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు.

ఉత్తరప్రదేశ్ మంత్రివర్గ సభ్యుల సంఖ్యను గురించి కాంగ్రెస్ అధిష్ఠాన వర్గం ఆలోచించిందా అని ఒక విలేకరి ప్రశ్నించగా శ్రీ సంజీవయ్య యు పి శాసన సభలో ఎంత మంది సభ్యులున్నారని ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుని ప్రశ్నించారు

ఆ సంఖ్య 431 అని ఆయన చెప్పగా అది మొత్తం దేశంలోనే పెద్ద శాసనసభ అని శ్రీ సంజీవయ్య అన్నారు

అత్యవసర పరిస్థితి ఎంతకాలం వుండగలదన్న ప్రశ్నకు శ్రీ సంజీవయ్య జవాబు యిస్తూ అది చైనా వైఖరిపై ఆధారపడి వుంటుందన్నారు.

ఉపఎన్నికలను గురించి ఆయన ప్రస్తావిస్తూ అత్యవసర పరిస్థితిదృష్ట్యా ఇందుకు మరికొంతకాలం వేచి వుండాలన్నారు.

సోషలిస్టు, ప్రజాసోషలిస్టుపార్టీల విలీనం విషయాన్ని గురించిన ప్రశ్నకు సంజీవయ్య సమాధాన మిస్తూ అది మంచిదేనని, వారైనా ప్రతిపక్షం పైకి రావాలని తాము కోరుతున్నామని అన్నారు.

ప్రజాసోషలిస్టు పార్టీగాని, కమ్యూనిస్టు పార్టీగాని కాంగ్రెసులో చేరే అవకాశాన్ని గురించి ప్రశ్నించగా ఆయన జవాబుచెబుతూ ప్రజాసోషలిస్టులు అలా కోరితే తామతప్పక దానిని పరిశీలించ గలమని కమ్యూనిస్టు పార్టీ కాంగ్రెస్‌లో కలిసే అవకాశం మాత్రం లేదని చెప్పారు.

అణ్వాస్త్ర పరీక్షల నిషేధంపై చర్చలు

మూడు రాజ్యాల ప్రతినిధుల ఒప్పందానికి చేరువలోవున్నట్టు న్యూయార్క్‌వర్గాల వెల్లడి

ఐక్యరాజ్యసమితి, జనవరి 29—

భూగర్భ అణ్వస్త్ర పరీక్షలను నిలుపుదలచేస్తూ ప్రెసిడెంట్ కెనెడీ చేసిన ప్రకటన దృష్ట్యా, అణ్వస్త్ర పరీక్షల నిషేధం సమస్యపై చర్చలు జరుపుతున్న అమెరికా, బ్రిటన్, రష్యా ప్రతినిధులు ఒప్పందానికి అతి చేరువలో వున్నారని తెలుస్తున్నది.

మూడుదేశాల ప్రతినిధులు నేడు న్యూయార్క్‌లో తిరిగి చర్చలు ప్రారంభిస్తున్న సందర్భంలో సోవియెట్ వర్గాలవారు ఈ విషయాన్ని తెలియజేశారు.

ఇంతవరకు ఎటువంటి ఒప్పందం కుదరనప్పటికి, వాస్తవానికి ప్రతినిధులు ఒప్పందానికి అతి సన్నిహితంగా వున్నారని ఈ వర్గాలు వెల్లడించినవి.

ఫిబ్రవరి 12 వ తేదీన 18 రాజ్యాల నిరాయుధీకరణ మహాసభ పునఃపారంభమయ్యే లోపల చర్చలలో ప్రతిష్టంభన తొలగిపోవాలని తాము వాంఛిస్తున్నామని ఈ వర్గాలు చెప్పాయి.

వ్యాఖ్యానించడానికి వాషింగ్టన్ తిరస్కృతి

వాషింగ్టన్, జనవరి 29 — అణ్వస్త్ర పరీక్షల నిషేధంపై మూడు అగ్ర రాజ్యాలు జరుపుతున్న చర్చలు ఒప్పందానికి అతి చేరువలో వున్నదని న్యూయార్క్‌లోని సోవియెట్ వర్గాలు చేసిన ప్రకటనపై వ్యాఖ్యానించడానికి అమెరికన్ అధికారులు తిరస్కరించారు.

ఈ చర్చలు విజయవంతంగా ముగుస్తాయో లేదో చెప్పడం కష్టమని వారు అన్నారు. అణ్వస్త్ర పరీక్షల నిషేధం విషయంలో ఇంకా పరిష్కరించుకొనవలసిన సమస్యలు ఎన్నో వున్నవని వారు చెప్పారు.

ఉత్పత్తిదారులనుంచి ముడిఇనుము కొనడానికి ప్రభుత్వం ఒక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటున్నదని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి సోమవారంనాడు, రాష్ట్ర శాసనసభలో చెప్పినట్టు కలకత్తా వార్త.

కర్నాటక

100% ప్యూర్ కాఫీ లేక ఫ్రెంచ్ కాఫీ 100 గ్రాముల పొట్లములలో లభిస్తుంది

స్టాకు దొరకు చోట్లు :

* కాకినాడ: శ్రీ చింతా కృష్ణమూర్తి.
* కాకినాడ: మెసర్స్. ప్యాన్సీ ఎంపోరియం.
* కాదేవల్లిగూడెం: మెసర్స్. ఎలి సీతారామయ్య అండ్ సన్స్.
* బోడవరం: శ్రీ పుప్పల వెంకటరమణమూర్తి.
* పిఠాపురం: శ్రీ తవ్వా సుబ్బారావు.

చైనా దురాక్రమణ నుంచి సియాంగ్ డివిజన్ విముక్తి

అస్సాం శాసనసభ్యుల బృందం వెల్లడి

షిల్లాంగ్, జనవరి 29—

నేపాలోని సియాంగ్ సరిహద్దు ప్రాంతమంతా చైనా దురాక్రమణ నుంచి విముక్తమైనదని, ఆ ప్రాంతంలో ఇటీవల పర్యటించి వచ్చిన శాసన సభ్యులు. ప్రభుత్వోద్యోగుల బృందం ద్వారా తెలియవచ్చింది.

ఈ బృందానికి అస్సాం శాసన సభ్యుడు శ్రీ ఇంద్రేశ్వర్ భేంద్ నాయకత్వం వహించారు

ఈ బృందానికి ఆలాంగ్‌వద్ద, రాజకీయాధికారి, కొండజాతి నాయకులు ఘన స్వాగతం చెప్పారు

ఆలాంగ్ సుమారు 8 మైళ్ళ దూరంలో వున్న పోస్టీలో కొండజాతి ప్రజలు ఈ బృందాన్ని చిరునగవుతో ఆహ్వానించి సత్కరించారు

సిక్కిం సరిహద్దులో భద్రత చర్యలు

గాంగ్‌టక్, జనవరి 29—సిక్కిం సరిహద్దులలో చైనావారు సైనికసమీకరణ జరుపుతున్నట్టు వచ్చిన వార్తల ఫలితంగా, కమ్యూనిస్టు చైనా ఏజంట్లు టిబెటన్ వేషధారణలో దేశంలోకి ప్రవేశించకుండా నిరోధించడానికి. సిక్కిం అధికారులు సరిహద్దులలో తగు భద్రత చర్యలు గైకొంటున్నట్టు విశ్వసనీయ వర్గాలద్వారా తెలియవచ్చింది

1962 జనవరిలో ఇండియా—టిబెట్‌ల మధ్య వాణిజ్య సంబంధాలు తెగిపోయిన తర్వాత టిబెటన్‌లను సిక్కింలోకి ప్రవేశించడంపై సిక్కిం అధికారులు నిషేధాన్ని విధించారు ఈ నిషేధం అమలులో వున్నప్పటికి అప్పుడప్పుడు టిబెటన్ విద్యార్థులు సిక్కింలో ప్రవేశించిన సంఘటనలు జరిగినవి జటీవల టిబెట్ విద్యార్థులు ప్రవేశం ఎక్కువైనదని. చైనావల్ల సంభవించే ప్రమాదాన్ని దృష్టిలో పెట్టుకుని సరిహద్దులో భద్రత చర్యలను అధికారులు పటిష్ఠం చేసినట్టు తెలియవచ్చింది.

సరిహద్దు వివాదంపై చర్చలు

ప్రారంభానికి ఇండియా విఘాతం కలిగిస్తున్నదని పీపుల్స్ డెయిలీ ఆరోపణ

పెకింగ్, జనవరి 29—సరిహద్దు సమస్యపై భారత, చైనాలు సంప్రతింపులు ప్రారంభి చకుండా అడ్డుకొనడానికి, కొలంబో ప్రతిపాదనలలోని అంశాలకు ఇండియా విఘాతం కలిగిస్తున్నదని పీపుల్స్ డెయిలీ ఆరోపించింది

సంభాషణలు ప్రారంభించ డానికి ముందు పరస్పరం కొలంబో ప్రతిపాదన పై వివరాలను తెలియ జేయాలని ఇండియా వలె చైనా కోరలేదని కాని ఇండియా మాత్రం ఆ ప్రతిపాదనలకు స్వతభాష్యం చెప్పుకుని వాటిని ఉన్నదున్నట్టుగా అంగీకరించినట్టు గత వారం ప్రకటించడం జరిగిందని ఆ పత్రిక ప్రకటించింది

చైనా, భారత దేశాల అధికారులమధ్య చర్చలు ప్రారంభం కావడానికి కొలంబో ప్రతిపాదనలు ప్రాతిపదికగా వుండడానికి తాము అంగీకరించినట్టు చౌ ఎన్-లై ప్రకటించారు

కొలంబో ప్రతిపాదనలు అస్పష్టంగా వున్నవని ఆ పత్రిక అభివర్ణించింది.

బెంగుళూరు ఆసుపత్రిలో క్షయ విభాగం

ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌చే ప్రారంభోత్సవం

బెంగుళూరు, జనవరి 29— మాజీ సైనికుల పునరావాస సంఘంవారి విరాళంతో నిర్మించబడిన క్షయరోగుల వార్డుకు నిన్న ఇక్కడ ఆంధ్రప్రదేశ్ గవర్నర్ యస్ యస్ శ్రీ నగేష్ ప్రారంభోత్సవం చేశారు.

ఆ సందర్భంలో ప్రసంగిస్తూ శ్రీ నగేష్ భారత సైనికుల శౌర్యాన్ని, త్యాగాన్ని ప్రశంసించారు.

చైనా దురాక్రమణ గురించి ప్రస్తావించి పోరాటం ఎంతకాలం సాగినా విజయం మనదేనని స్పష్టంచేశారు.

మాజీ సైనికుల సమస్యలను శ్రీ నగేష్ అభినందించారు.

మైసూరు ఆరోగ్యమంత్రి డాక్టర్ కె నాగన్న అధ్యక్షత వహించారు.

కౌలాలంపూర్‌లో మహమ్మదీయ మహాసభ

న్యూఢిల్లీ, జనవరి 29— వచ్చే నెలలో కౌలాలంపూర్‌లో జరుగు కొరాన్ మహాసభలో ఇండియా తరపున పాల్గొనడానికి శ్రీ క్వారీ అబ్దుల్ సలీమ్, శ్రీ క్వారీజియా అహమ్మద్‌ను ప్రతినిధులుగా ఎన్నిక చేశారు

కొరాన్ సదనంలో జరిగిన పోటీలో వారిని ఎన్నిక చేశారు.

ఆస్ట్రేలియా క్రికెట్

ఆస్ట్రేలియాచే 6 వికెట్ల నష్టానికి 225 పరుగులు

అడెలాయిడ్, జనవరి 29—

ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ జట్టుల మధ్య ఇక్కడ జరుగుతున్న నాలుగవ టెస్టు పోటీలో నేడు నాలుగవరోజున ఆట ముగిసే సరికి ఆస్ట్రేలియా రెండవ ఇన్నింగ్స్‌లో ఆరు వికెట్ల నష్టానికి 225 పరుగులు చేసింది.

వెలుతురు సరిగా లేని కారణంగా ఆట నాలుగు నిమిషాలు ముందుగానే ముగించారు

మొదటి ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా 393, ఇంగ్లండు జట్టు 331 పరుగులు చేశారు.

వచ్చిన బెంగాల్ చిత్రకారులు, శిల్పులు, తమ కళా ఖండాలను జాతీయ రక్షణ నిధికై నిన్న ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్‌కు సమర్పించినట్టు కలకత్తా వార్త.

ఎగుమతి వస్తువుల నాణ్యం పరిరక్షణ

పార్లమెంటు వచ్చే సమావేశంలో బిల్లు ప్రతిపాదించనున్నట్టు శ్రీ.కె. సి. రెడ్డి వెల్లడి

కలకత్తా, జనవరి 29—

ఎగుమతుల పెంపుదల ఆశయంతో వస్తువుల నాణ్యం విషయమైతగు కంట్రోలు విధించడానికి వీలుగా పార్లమెంటు వచ్చే సమావేశంలో ప్రత్యేక శాసనాన్ని ప్రవేశపెట్టాలని ప్రభుత్వం సంకల్పించిందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమలమంత్రి శ్రీ కె. సి. రెడ్డి నిన్న ఇక్కడ తెలియజేశారు.

సరకులను ఎగుమతికై నౌకలకు ఎక్కించే ముందు నాణ్యం విషయమై తనిఖీ చేయడానికి కూడా సంకల్పించినట్టు ఆయన తెలిపారు.

గుర్తించిన ప్రమాణాల ప్రాతిపదికపై అన్నిముఖ్యమైన ఎగుమతివస్తువుల నాణ్యం, కంట్రోలు, ఓడలకు సరకును ఎక్కించే ముందు పర్యవేక్షణకు దళలవారీ కార్యక్రమాన్ని రూపొందించడానికి ఎగుమతుల పర్యవేక్షణ, సలహా సంఘం ఏర్పాటయిందని ఆయన చెప్పారు.

భారతీయ ఎగుమతుల ప్రమాణాల పర్యవేక్షణ మహాసభకు శ్రీ రెడ్డి అధ్యక్షత వహించారు.

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ దానికి ప్రారంభోత్సవం చేశారు.

దేశరక్షణకు అవసరమైన పరికరాలు, ఆయుధాలనుసంపాదించుకొనడానికి ప్రస్తుతం ఎక్కువగ అవసరమైన విదేశీమారక ద్రవ్యం సంపాదనకు ఎగుమతుల పెంపుదల ఒక మార్గమని, ఇప్పుడు ఈ సమస్యను ప్రభుత్వం తీవ్రంగా పరిశీలిస్తున్నదని శ్రీ కె. సి. రెడ్డి అన్నారు.

కాని ఎగుమతుల అభివృద్ధికి ఎంతో కృషి చేసినప్పటికి, కొన్ని సందర్భాలలో ఒప్పందం కుదిరిన 'కాంట్రాక్ట్స్'కు అనుగుణంగా సరకులను సరఫరా చేయలేక పోతున్నందువల్ల దేశంనుంచి ఎగుమతులు దెబ్బతింటున్నవని ఆయన అన్నారు.

నాణ్యంలో ఉన్నత ప్రమాణాలను నెలకొల్పేవరకు విదేశీయుల విశ్వాసాన్ని దూరగొనలేమన్నది నగ్న సత్యమని ఆయన చెప్పారు.

భారతీయ వస్తువుల ప్రమాణాల పర్యవేక్షణ సంస్థ కార్యక్రమాన్ని గురించి ఆయన సమీక్షిస్తూ, రక్షణపరాల బాధ్యతనుకూడా నిర్వర్తించడానికి వీలుగా ప్రస్తుత అత్యయిక పరిస్థితిలో ఈ సంస్థ కార్యక్రమాలు విస్తృతం చేయబడాలన్నారు.

ఎగుమతుల అభివృద్ధికి వస్తువుల నాణ్యంలో అంతర్జాతీయ ప్రమాణాలు నెలకొల్పడం అవసరమని శ్రీ రెడ్డి అన్నారు.

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ మాట్లాడుతూ, ఉత్పత్తి తక్కువగా వుండి, ప్రతిఒక్కరి పనితనం లెక్కలోనికి వచ్చే రోజులు మారిపోయినవని, ఇప్పుడు యంత్రాలద్వారా భారీయెత్తున ఉత్పత్తి సాగుతున్నదని. ఈ సమయంలో జాతీయ-అంతర్జాతీయ ప్రమాణాలను పాటించడం అవసరమని అన్నారు.

టెలిగ్రామ్స్ : సర్వారాయ. టెలిఫోన్ : 200

సర్వారాయ టెక్స్‌టైల్స్ లిమిటెడ్

కాకినాడ

రిజిష్టర్డు ఆఫీసు : కాకినాడ.

మేలిరకం దూదితో ఆధునికమైన విదేశీ యంత్రములతో ఆంధ్రప్రదేశ్‌లోని చేనేత మగ్గములకు అందించుచు ప్రశస్తమైన నూలు అని చేనేత పారిశ్రామికుల మన్నన లందుకుంటున్న సంస్థ.

లైసెన్సుపొందిన కదుళ్ళు : 23,760

తయారు చేయుచున్న నూలు నెంబర్లు

26, 40, 50, 60

డైరెక్టర్ల బోర్డు :

శ్రీ బిక్కిన వెంకటరత్నము (చైర్మన్)
శ్రీ ఎస్. బి పి. వి. చలపతిరావు
శ్రీ జి. ఆర్. గోవిందరాజులునాయుడు
శ్రీ ఎస్. బి. పి. బి. కె. సత్యనారాయణరావు
శ్రీ పట్టిమాటి పట్టాభిరామన్న
శ్రీ చందలాడ వీరభద్రరావు
శ్రీ దాట్ల సూర్యనారాయణరాజు
శ్రీ మద్ది సుదర్శనం, (I. F. C. Nominee)

మేనేజింగ్ ఏజంట్లు :

ది సర్వారాయ ఏజన్సీస్ (ప్రై) లిమిటెడ్

గాంధినగరం — కాకినాడ

సవరణ

26వ తేదీ "ఆంధ్రజ్యోతి" రెండవ పేజీలో "పీరాల ఇంజనీరింగ్ కాలేజ్" అను వార్తలో శ్రీమతి అన్నపూర్ణాబాయి రెండువేల రూపాయల విరాళమివ్వడానికి అంగీకరించినట్టు పడింది. రెండువేలకు బదులు రెండు లక్షలుగా చదువుకొనవలసిందిగా పాఠకులకు మనవి. —ఎడిటర్.

'అనాసిన్'

నొప్పి నివారణకు చాలా మంచిది

ఎందుకనగా అది నాలుగు విధాల చర్యజరుపును

నొప్పిని పోగొట్టును
జ్వరమును తగ్గించును
నరములను శమనపరచును
నీరసమును తొలిగించును

మందులతో గూడియున్న అనాసిన్ అధిక బొడర శక్తిని సమకూరుస్తుంది మరియు అది అన్ని విధములైన నొప్పులకు చాలా మంచిది... తల నొప్పులు, జలుబులు, పన్ను నొప్పి, వొళ్ల నొప్పులు అనాసిన్ జ్వరమును తగ్గించుతుంది కూడా, నరముల పోట్లను శమన పరచి, నీరసమును పోగొట్టుతుంది. జ్ఞాపకముంచుకోండి, రెండు బిళ్లలు అనాసిన్ అత్యుత్తమ నొప్పి నివారిణి.



2 బిళ్లలు ధర 13 న.పై. మాత్రమే

Registered Users: GEOFFREY MANNERS & CO. LTD.

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-2.